సంపుటం 18 సంచిక 92 రిజిస్టరు నెం. 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

7—4—1960 హైదరాబాద్ గురువారం సంపాదకుడు. ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

రిపబ్లిక్ ఫోర్జ్ ఫ్యాక్టరీ

హైదరాబాద్, ఏప్రిల్ 6

రు. 80 లక్షల పెట్టుబడితో ఏర్పడనున్న రిపబ్లిక్ ఫోర్జు కంపెనీయొక్క రు. 10 లక్షల షేర్ల కొనడానికి రాష్ట్ర ప్రభుత్వము అంగీకరించింది.

ఈ కంపెనీ ప్రయివేటు విభాగములో నరత్‌నగర్ పారిశ్రామిక కాలనీయందు ఏర్పరచబడుతున్నది. ఈ ఉక్కుపోత కర్మాగారనిర్మాణానికి వాషింగ్‌టన్‌కు చెందిన అంతర్జాతీయ ఫోర్జు కార్పొరేషన్ రు. 75 లక్షల ముడిధాన్నిస్తున్నది. ఈ ఫ్యాక్టరీ తొలి దశలో 5 వేల టన్నుల సామగ్రిని, 1964 వరకు 12 వేల టన్నుల సామగ్రిని ఉత్పత్తి చేయగలదు.

101243

తాండూరులో కంకరకార్మికులమధ్య ఘర్షణ

హైదరాబాద్, ఏప్రిల్ 6: తాండూరులో నేటిమధ్యాహ్నం కంకర పగులకొట్టు కార్మికులలో రెండువర్గాలు ఘర్షణపడినందువల్ల పరిస్థితి మండికి గాయాలు తగిలాయని ఇందులో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరముగా ఉన్నదని శ్రీ జి. వెంకటస్వామి ఎం.ఎల్.ఏ. తెలుపుతున్నారు. వీరు తాండూరు కంకర గాళ్ళ సంఘపు అధ్యక్షులు, తాండూరు నుండి ఈరాత్రే హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. అధిక వేతనాలు మరియు బోనస్‌కు సంబంధించిన వీరిడిమాండ్లు కేంద్ర ప్రభుత్వం నియమించిన స్పెషల్ ట్రిబ్యూనల్ పరిశీలిస్తున్నది బయటినుండి దిగుమతిచేయబడిన కార్మికులు అకస్మాత్తుగా ఈయూనియన్‌కు చెందిన కార్మికులపై దాడి చేశారు. ఈవిషయం ట్రిబ్యూనల్ దృష్టికి తేబడింది.

చౌ ఎన్‌లైతో జరిపే సంప్రదింపుల్లో మనం దిగజారేదేమీలేదు

విజయవాడ-హైదరాబాద్ డయరీ ప్రాజెక్ట్

యూనో సంస్థనుండి భారీసహాయం: లక్షజనాభాగల నగరాలన్నిటికీమూడో ప్రణాళికలో ప్రభుత్వ పాల సప్లయి పథకాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

లక్ష జనాభాగల అన్ని నగరాల్లోనూ మూడో పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వ పాల సప్లయి పథకాలు అమలు జరుపబడుతాయని నేడు లోకసభలో వ్యవసాయశాఖడిప్యూటీ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ప్రకటించారు.

విజయవాడ- హైదరాబాద్ డయరీప్రాజెక్టు నిమిత్తం ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శిశు సంరక్షణనిధి సంస్థ కార్యవర్గం 126 మిలియన్ డాలర్ల సహాయాన్ని అందివ్వడానికి ఆమోదించినట్లు శ్రీ కృష్ణప్ప తెలిపారుకూడా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రదించిన మీదట యూనిసహాయాన్ని స్వీకరిస్తూ కుదుర్చుకొనే ఒప్పందం స్థిరపడుతుందట.

ఈ పాలసప్లయిపథకంక్రింద విజయవాడలో స్థాపించబడే పాలపొడి ఫ్యాక్టరీ ఇటువంటి ఫ్యాక్టరీలన్నింటికన్న పెద్దది కాగలదనీ 1963లో ఉత్పత్తి ప్రారంభించే యీఫ్యాక్టరీకై 8 15 కోట్లు పెట్టుబడి ఉంటుందనీ శ్రీ కృష్ణప్ప వివరించారు.

నెహ్రూచే వార్తా ఖండన

చైనాతో ఒప్పందానికై ప్రధాని నెహ్రూ లడాక్ లోని కొంతప్రాంతాన్ని వదలుకోవచ్చు నంటూ ఒక కలకత్తా పత్రికలో పడిన వార్త శుద్ధాబద్ధమని నేడులోకసభలో ప్రధానిశ్రీ నెహ్రూ వెల్లడించారు. ఇటువంటి నిరాధార వార్తలు జాతికి అపకారం కలిగిస్తాయన్నారు. అక్సయిచిన్ ప్రాంతము దానికి తూర్పునగల 800 చదరపు మైళ్ల ప్రాంతం వదులుకోడం తప్ప గత్యంతరంలేదని ప్రధాని ఇటీవలి ముఖ్యమంత్రులసమావేశంలో చెప్పగా పలువురు ముఖ్యమంత్రులు అసంతృప్తితో సమావేశంనుండి వెలికివచ్చారని ఆప్రత్రిక ప్రచురించిన వార్తలో ఉంది.

నేఫాప్రాంతంలో గత ఫిబ్రవరి మార్చినెలల్లో భారతభూభాగంపై చైనా విమానాల్ని చూచామనీ వాటి ధ్వనివిన్నామనీ 43 రిపోర్టులువచ్చాయనీ దానిపై ఇటువంటి సంఘటనలు ఇక జరుగరాదని చైనా రాయబార కార్యాలయానికి భారతప్రభుత్వం తన ఆక్షేపణ అందజేసిందనీ నేడు రాజ్యసభలో రక్షణ మంత్రి శ్రీ మీనన్ తెలిపారు.

కాళిదాసు, త్యాగరాజు తపాలా బిళ్ళలు

వర్తమాన సంవత్సరంలో కవి కాళిదాసు, త్యాగరాజు, తమిళ జాతీయ కవి సుబ్రహ్మణ్య భారతి, మైసూరు ఇంజనీర్ డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యల స్మారకార్థం తపాలా బిళ్ళలు విడుదలవుతాయని కమ్యూనికేషన్ల మంత్రి డా॥ పి. సుబ్బరాయన్ లోకసభలో నేడు తెలిపారు.

మౌలానా ఆజాద్, సుభాష్‌బోస్, సర్దార్ పటేల్‌ల స్మారకార్థం కూడా తపాలా బిళ్ళలు ముద్రిస్తారా అన్న ప్రశ్నకాయన శతవార్షికోత్సవాలనమయం వరకు వేచిఉండాలన్నారు. రవీంద్రనాథ్ టాగూర్ స్మారకంగా తపాలా బిళ్లలు వేసే ఆలోచన ఉందట.

మిగతా చివర పేజీలో

వినోబాతో రాష్ట్రపతిచర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడిక్కడినుండి కారులో సోనేపేటవెళ్ళి ఆచార్యవినోబాభావేను కలుసుకొని ఆయనతో రెండు గంటలసేపు గడిపారు.

ఆతరువాత డా॥ రాజేంద్రప్రసాద్ అక్కడ చేరిన అసంఖ్యాకప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశంలో ఆచార్య వినోబాభావే వంటి యోగి ఉండటం ప్రజల అదృష్టమన్నారు. ఆయన సర్వోదయం, రామరాజ్యంపై యిచ్చేసందేశంమనఅభివృద్ధికార్యక్రమాలకు నవచైతన్యాన్ని కల్గిస్తుందన్నారు.

ఒకదేశంయొక్క సౌభాగ్యం వస్తుసంబంధమైన స్థాయినిబట్టి నిర్ణయించబడదని ఆయనన్నారు.

ప్లానింగ్‌కమీషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణకూడ రాజేంద్రప్రసాద్-వినోబా చర్చలలో పాల్గొన్నారు.

ఒరిస్సా బొంబాయిలకు బియ్యంరవాణా

అరికట్టేందుకు ప్రత్యేక పోలీసు సిబ్బంది ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 6

దక్షిణ ఆహార మండలానికి వెలుపల ఉన్న బొంబాయి తదితర ప్రాంతాలకు అక్రమంగా బియ్యం వడ్ల రవాణాను నిరోధించడానికయి సరిహద్దులో బందోబస్తును అధికం చేయుటకు రాష్ట్రప్రభుత్వం 15 పోలీసు సబినస్పెక్టర్లు, పదహారు మంది హెడ్‌కానిస్టేబుల్‌ల నియమిస్తున్నది.

బొంబాయి ఆంధ్ర సరిహద్దులో ధాన్యపు అక్రమ రవాణాను అరికట్టుటకు కావలా కేంద్రాలు ఏర్పరచబడుతవి ఈ ప్రత్యేక సిబ్బందిని నిజామాబాదులో ప్రధాన కార్యాలయంగల డిప్యూటి కలెక్టరు హోదా ఉన్నట్టి ప్రత్యేకాధికారి అజమాయిషీచేస్తారు. ఈ దొంగవ్యాపార నిరోధానికి నిజామాబాద్‌లో ఒక సంచార దళం ఏర్పరచబడినది. ఆంధ్రప్రదేశ్ నుండి బియ్యం వడ్లు అక్రమంగా ఒక బొంబాయి రాష్ట్రానికే కాక ఒరిస్సాకు గూడా పంపబడుతున్నాయట. ఇందువల్ల స్థానిక మార్కెటులందు ధాన్యపు కొరత ఏర్పడుతున్నది. కావున ప్రభుత్వం సరిహద్దులందు బాగా కట్టుదిట్టం చేయదలుస్తున్నది.

నిజామాబాద్ జిల్లాలో నాల్గు ఆదిలాబాద్ జిల్లాలో రెండు శ్రీకాకుళం జిల్లాలో రెండు గస్తీకేంద్రాలు ఏర్పరచబడుతవి.

ఢిల్లీ మేయరుగా కాంగ్రెసువాది ఎన్నిక

జనసంఘ అభ్యర్థిపై శ్రీ శ్యాంనాథ్‌కు 19 ఓట్ల మెజార్టీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఢిల్లీ మునిసిపల్ కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ శ్యాంనాథ్ తన ప్రత్యర్థి హరీష్ చందర్ (జనసంఘం) ను 19 ఓట్ల తేడాతో ఓడించి ఢిల్లీ మేయరుగా ఎన్నుకోబడినారు.

శ్రీశ్యాంనాథ్‌కు 49 ఓట్లు, హరీష్ చందర్‌కు 30 ఓట్లు వచ్చినవి. ఆర్గురు కమ్యూనిష్టు సభ్యులు తటస్థంగా ఉన్నారు.

లక్నోకు స్వతంత్రపార్టీ నాయకుల రాక

లక్నో, ఏప్రిల్ 6

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి చైర్‌మెన్ ఎన్. జి. రంగా కాన్పూర్ నుండి ఇక్కడికి విమానంలో వచ్చారు. వీరిరెంట పార్టి ప్రధాన కార్యదర్శి ఎమ్.ఆర్. మాసానీ గూడా ఉన్నారు.

ప్రభుత్వవిధానంలో మార్పు లేదని ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

తాము జరిపే సంప్రదింపుల పార్లమెంటుకు ఎరుక పరచగలమని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలకు హామీ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 6

ఇండియా-చైనా సరిహద్దు వివాదంపై తాము ఇంతకు క్రితం లోకసభలో మాట్లాడినప్పటినుండి ప్రభుత్వ దృక్పథంలో ఎట్టి మార్పు కలుగలేదని పార్లమెంటులోని కమ్యూనిస్టేతర ప్రతిపక్ష వర్గాలకు ప్రధాని నెహ్రూ తెలిపారు.

ఈ వర్గాలు యీ నెల 4వ తేదీన వ్రాసిన లేఖకు ఇచ్చిన సమాధానంలో శ్రీ నెహ్రూ ఉభయప్రధానుల సమావేశానికి ముందుగా కొన్ని షర్తులు పూర్తిచేయబడాలని అప్పుడే తాము చైనా ప్రధానిని ఆహ్వానించగలమని అనలేదన్నారు.

తాము ఇంతకు క్రితం సూచించినట్టి షర్తులవల్ల ఇట్టి సంప్రదింపులు ఇంకా సుకరం కాగలవని భావిస్తున్నామన్నారు. లేనిచో ఉభయప్రభుత్వాల దృక్పథాలమధ్య పెద్ద తేడా ఉండగలదన్నారు నెహ్రూ. భారత ప్రధాని నెహ్రూ చౌఎన్‌లైతో సాగించే చర్చలలో భారతదేశం ఇంతవరకూ అనుసరిస్తున్న విధానానికి ఏమాత్రం భంగం లేకుండా వ్యవహరింపవలసినదిగా ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖలో ఈ ప్రతిపక్షాలు కోరాయి.

నెహ్రూ ఈ లేఖకు ఇచ్చిన సమాధానంలో స్వాతంత్ర్యానికి పూర్వంగానీ ఆ తర్వాతగానీ మనతో ఏకీభవించని ప్రభుత్వాల ప్రతినిధులతో సంప్రదింపుల జరుప నిరాకరించరాదనేదే మన విధానమై ఉన్నదని, ఇట్టి సమావేశాలు సంప్రదింపులు ఎంతవరకు సత్ఫలితాల ఇవ్వగలుగుతాయో లేదో అనేది వేరే విషయమని స్పష్టంచేశారు.

ఇక ఈనెల 19వతేదీన ఢిల్లీకి సంప్రదింపుల నిమిత్తం వచ్చే చైనా ప్రధానికి బహిరంగ సత్కారాలు సన్మానాలు ఏవీ ఏర్పాటు చేయరాదన్న కోర్కెపై ప్రధాని నెహ్రూ యితర దేశాల ప్రభుత్వాల నాయకులు మన దేశం వచ్చినప్పుడు అనుసరించే సాంప్రదాయాలు చూపబడే గౌరవం అందరికి జరుగాల్సినదేనని వానికి సంబంధించిన నియమనిబంధనల పాటించక పోవడం మన సాంస్కృతిక సాంప్రదాయాలకుభిన్నమయినదిగాఉండగలదన్నారు తాముచైనాప్రధానితోబరిపేసంప్రదింపుల పార్లమెంటుకు తెలియపరచగలమని హామీ ఇచ్చారు.

సర్వోదయ నాయకుని ఆమరణ దీక్ష

ఆంధ్ర ప్రభుత్వానికి 'అల్టిమేటం"

హైదరాబాద్, ఏప్రిల్ 6

కృష్ణాజిల్లానుంచి నల్లగొండ జిల్లాకు మార్చబడిన మునుగాల తాలూకాలోని రేపాల గ్రామంలో మద్య నిషేధాన్ని తిరిగి ఆచరణలో పెట్టకపోతే ఆమరణ నిరశన వ్రతాన్ని ప్రారంభిస్తానని గాంధీజి శిష్యుడు, సర్వోదయ నాయకుడు అయిన శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అల్టిమేటమిచ్చారు. నల్లగొండలో చేర్పకముందు రేపాలలో మద్యనిషేధముండేది. తెలంగాణాలో మద్యనిషేధములేదుకాబట్టి రేపాలలో పూర్వపు నిషేధాన్ని తొలగించారు.

గుంటూరు మున్సిపల్ అధ్యక్షుడు డా॥ ఆర్. వి. సుబ్బారావు అధ్యక్షతన గతఆదివారంగుంటూరుగాంధీపార్కులో జరిగినబహిరంగసభలో శ్రీసుబ్రహ్మణ్యం ఆలా ప్రకటించారు. రేపాలలోభూదాన జయంతి దినసమైన ఏప్రిల్ 18 న సత్యాగ్రహము ప్రారంభించగలనని ఒకవేళ ఈచర్యవిఫలమైతే మద్యపాన దురభ్యాసాన్ని నిర్మూలించుటకుగాను నిరసనవ్రతం పారంభిస్తానని తెలిపారు, స్వాతంత్ర్య సమరోద్యమంలో శ్రీ సుబ్రహ్మణ్యం త్యాగాలను తన ప్రసంగములో డా॥ రావు పేర్కొన్నారు. ఏప్రిల్ 15లోపున ప్రభుత్వంవద్దనుంచి తగు సమాధానం రానిఎడల తాను సత్యాగ్రహం ప్రారంభిస్తానన్నారు. 25 మంది అనుచరుల తోడ్పాటుతో ఈత చెట్లను నరుకుట, కల్లు కుండలను పగులగొట్టుట, కల్లు దుకాణాల వద్ద పికెటింగ్ రూపంలో తన సత్యాగ్రహము సాగగలదన్నారు.

కామన్వెల్త్‌లో రిపబ్లిక్‌గా సింహళం

అల్పసంఖ్యాకులకు మూలహక్కులు కల్పించబడుతాయని కొత్తపార్లమెంట్‌ను ప్రారంభిస్తూ గవర్నర్ జనరలు ఉద్ఘాటన

కొలంబో, ఏప్రిల్ 6

సింహళాన్ని కామన్వెల్తులోరిపబ్లిక్‌గా రూపొందించి, అల్పసంఖ్యాకులకు మూలహక్కుల్నికల్పిస్తూ రాజ్యాంగాన్ని సవరించడానికి తన ప్రభుత్వం సత్వరచర్యల్నిగైకొంటుందని కొత్తగా ఎన్నికైన పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తూ గవర్నర్ జనరల్ సర్ ఆలివర్ గుణతిలకె నేడు ప్రకటించారు.

1948లో సింహళానికి స్వాతంత్ర్యం వచ్చిననాటినుండి ఏర్పడిన పార్లమెంటులో యిది నాల్గవది. కొత్త ప్రభుత్వ విదేశాంగ విధానం తటస్థవైఖరిని అవలంబించి ఏ అగ్రకూటమితోనూ చేరక అన్ని దేశాలతోనూ స్నేహంగా ఉండటమే నన్నారు.

ప్రధాని డడ్లీ సేనానాయకే గారి ఐక్యజాతీయ పార్టీ ఆశయ లక్ష్యాలను గవర్నర్ జనరల్ తన ప్రసంగంలో వివరించారు.

శ్రీ నరోత్తమరెడ్డికి సన్మానం

హైదరాబాదు, ఏప్రిల్ 6

ఖైరతాబాద్ మండల కాంగ్రెసు కమిటీ, దళితజాతి సంఘం మున్నగు సంస్థలు రేపు ఏప్రిల్ 7వ తేదీరాత్రి 7 గంటలకు ఖైరతాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి, శాసనసభ డిప్యూటి స్పీకర్ శ్రీ టి ఎన్, సదాలక్ష్మిలను సన్మానిస్తాయి.

బ్రిటనులో సినిమాలపై వినోదపుపన్ను రద్దు

సారాయం ఖరీదు తగ్గింపు, సిగరెట్ల ఖరీదు పెంపుదల

లండన్, ఏప్రిల్ 6

కొత్త ఆర్థిక సంవత్సరానికి బ్రిటిషు ఆర్థికమంత్రి డెరిక్ హెత్‌కోట్ అమెరికా ప్రవేశ పెట్టిన బడ్జెటు ప్రకారం మత్తు పానీయాలపై రేటు తగ్గించబడి సిగరెట్ల ఖరీదు హెచ్చించబడింది. ఈ కొత్త బడ్జెటు ప్రకారం సారాయం సీసాఖరీదు 3 షిల్లింగులు తగ్గితే సిగరెట్టు పెట్టెఖరీదు 2 పెన్నీలు పెరుగుతుంది

ఈ బడ్జెటుద్వారా బ్రిటనులో సినిమా ప్రవేశపన్ను రద్దుపరచబడింది అయితే తక్షణమే సినిమారేట్లు తగ్గవని ఒక సినిమా పరిశ్రమ ప్రతినిధి అన్నాడు.

జీవితమంతా దేశానికి సేవచేసిన నాయకుడు

రాజాజీ సభకు అంతరాయం కలగడం విచారకరమని పంత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

హోంమంత్రి పంత్ నేడు రాజ్యసభలో ద్విభాషా బొంబాయిరాష్ట్ర విభజన బిల్లును సంయుక్త సెలక్టు కమిటికి నివేదించాలనే ప్రతిపాదనపై ప్రసంగిస్తూ కొన్నిరోజులక్రితం వారణాసిలో శ్రీ సి. రాజగోపాలాచారిని సభలో మాట్లాడనివ్వకుండా చేయడానికి విచారాన్ని వ్యక్తంచేశారు.

వారణాసి సంఘటనలవలన హిందీ ప్రచారానికే అవరోధంకల్గినదన్నారు. ఎవరైనా విశాఖలోఅయినా మాట్లాడవచ్చు. యిష్టమైనవారు వినవచ్చు. లేనివారు వెళ్ళిపోవచ్చు. అంతేగాని సభను చెదరగొట్టడం అందులోనూ జీవితమంతా దేశానికి సేవచేసిన ఒక ప్రముఖ దేశనాయకునికి అలా జరగడం-విచారకరమన్నారు.

రెండుపార్టీలకు చెందినవారి ఘర్షణ

కర్నూలుజిల్లాతంగడంచ గ్రామంలో ఒకనిమృతి 5గురికిగాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 6

కర్నూలుజిల్లాతంగడంచగ్రామంలో ఈమధ్య జరిగిన రొమ్మిలో పెద్దనాగన్న అనునాతడుచనిపోయాడుమరో 5గురు గాయపడినారు. కమ్యూనిస్టు ఊరేగింపుదారులు కాంగ్రెసు ఊరేగింపుదారులమధ్య ఈఘర్షణ జరిగినది.

సూర్యాపేటలో అగ్ని నిర్వాపక కేంద్రం

నల్లగొండ, ఏప్రిల్ 6

నల్లగొండ జిల్లాలో తొలి అగ్ని నిర్వాపక కేంద్రం సూర్యాపేటలో ఏర్పరచబడినది. దీనికి రాష్ట్ర హోంమంత్రి ఎం.నరసింగరావుగారు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమానికి అడిషనల్ ఐజి పి. ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ శివకుమార్‌లాల్ అధ్యక్షత వహించారు.

వెయ్యిమంది నెల్లూరుజిల్లా ప్రజాసోషలిస్టులు కాంగ్రెసులో చేరిక

నెల్లూరు, ఏప్రిల్ 6

ఆంధ్ర ప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన వెయ్యిమంది దాని ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యతోసహా కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెసులో చేరుతున్న యీ పి. ఎస్. పి. ప్రముఖులను ఆహ్వానిస్తూ రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సామ్యవాద సరళి సమాజాన్ని నిర్మించదలుచుకొని కంకణము కట్టుకున్న కాంగ్రెసును బలపరచవలసిన ఆవశ్యకత ఉందనీ లక్ష్య సాధన సత్వరమే సాగడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు.

శ్రీ జి. సి. కొండయ్య భారతదేశములో సోషలిస్టు భావన ఉద్భుద్ధము కావడానికి కారణాల్ని తాము కాంగ్రెసులో చేరడానికి కారణాల్ని వివరించారు.

ఈ సమావేశానికి నెల్లూరు డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ టి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

లారీప్రమాదంలో డ్రైవరు మృతి

విజయవాడ, ఏప్రిల్ 6

నేడు మంగళవారం విజయవాడ హైదరాబాదు రోడ్డుపైన ఒక లారీ చెట్టును ఢీకొన్న కారణంగా ఒకవ్యక్తి మరణించినట్లు కొన్నివేలు చిలువ చేసే సామగ్రి నష్టమయినది ఈ ప్రమాదంలో ఎస్పంటురున్న గోవిందచారులు,మరికొంత సామాను సాలురోజులవరకు మండుచుండెను లారీ కర్రభాగాలు, రబ్బర్లన్నీ కాలిపోవలసిపోవుభాగాలు మాత్రమే మిగిలిపోయాయి ఢీకొనుటలో విండ్‌స్క్రీన్, లారీవెనుకభాగం ఏకమయిన కారణంగా డ్రయివరు అందులో నిక్కువడి డిజిల్ టాంక్ పేలుడువల్ల మంటలలో దగ్ధమయిపోయినాడు. ఎపిటి 4978 అను నంబరు ప్లేటుగూత్రం చెక్కుచెదరకుండా మిగిలింది. డ్రయివర్లనిర్లక్ష్యం మొరటుతనం కారణంగా ఈ రోడ్డుప్రమాదాలు తరచు జరుగుతుంటాయని తెలుస్తున్నది.

బొంబాయిరాష్ట్ర విభజన బిల్లు

సెలక్టుకమిటికినివేదించేప్రతిపాదన రాజ్యసభ పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

బొంబాయిరాష్ట్ర విభజనబిల్లును జాయింట్ సెలక్టు కమిటికి నివేదించే ప్రతిపాదన నేడు రాజ్యసభలో అసంపూర్తిగానే చర్చింపబడినది. నేటిచర్చలో పాల్గొన్న సభ్యులంతాతమప్రతిపాదనను బలపరచారు.

మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల నిర్మాణం సుహృద్భావ సామరస్య పూర్వకంగాజరుగాలని వీరుఆశించారు.

కేప్‌టౌను శివారులోని న్యాంగా స్థితి

కేప్‌టౌన్, ఏప్రిల్ 6

ఆఫ్రికనులు నివసించే న్యాంగావిప్లవకారుల చేతిలో ఉన్నదని కేప్‌టౌను పోలీస్ డిప్యూటి ప్రధానాధికారి కల్నల్ ఏ.సి. రే తెలిపారు. ఇక్కడి ఆఫ్రికను జాతీయవాదులు పనిలోకి వెళ్ళదలచిన ఆఫ్రికనుల పోనివ్వడం లేదని వారిపై అత్యాచారాలకు దిగుతున్నారని ఈతను సూచించాడు.

రామస్వామి నిరశన వ్రతం

హైదరాబాదు, ఏప్రిల్ 6

ఖైరతాబాద్ బెల్లావిస్తావద్దఏప్రిల్ 1 నుండి నిరశన వ్రతం పూనుచున్న శ్రీ రామస్వామి శరీరస్థితి క్షీణించుచున్నది. వందలాదిప్రజలు తమ సానుభూతిని తెలుపుటకు ప్రత్యేక శిబిరం వద్దకు పోవుచున్నారు. ప్రభుత్వఅడ్మిని స్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి అధికారులు శ్రీ రామస్వామి, శ్రీ లాల్ మహమ్మద్, శ్రీ జి. అంథోని, శ్రీ నిజాముద్దిన్, శ్రీ ఉస్మానాలిఅను నాల్గవ తరగతి ఉద్యోగులు పనిలో తొలగించిన కారణంగా ఈనిరశనవ్రతంజరుగుచున్నది. వీరందరికి 1 నుండి 2 న్నర సంవత్సరముల సర్వీసు ఉన్నదని తెలియుచున్నది.

ప్రపంచ సైకిలు పర్యటకుడు శ్రీ ఎస్.కె. డే బెంగుళూర్‌కుపయాణం

హైదరాబాదు, ఏప్రిల్ 6

లండన్ నుండి హైదరాబాదుకు ఏప్రిల్ 3వ తేదీన వచ్చిన ప్రపంచ సైకిలు పర్యటకుడు శ్రీ ఎస్. కె. డే రేపు బెంగుళూరుకు ప్రయాణమవుతున్నారు. ఇప్పటికి 8000 మైళ్ళు పర్యటన చేశారు. హైదరాబాదులో హోటలు అపోలోయేషన్ కాని యితర ప్రజాసంస్థలు కాని తగుప్రోత్సాహము తమకుయివ్వలేదని, ఆంధ్రప్రదేశ్‌లో తమపర్యటనవిరుద్ధావళిని కలిగించిందన్నారు.

చైనీస్ ఉద్యోగికి బ్రిటన్‌లో ఆశ్రయం

లండన్, ఏప్రిల్ 4

ఈ మధ్యవరకు ఇక్కడ చైనీస్ రాయబార కార్యాలయంలో ప్రధాన ప్రోడ్యూసరుగా ఉన్న హోలుయాకు బ్రిటనులో రాజకీయంగా ఆశ్రయమివ్వబడినది.

ఆంధ్రలో వైద్య కళాశాలల సీట్ల సంఖ్య రెటింపు

వెనుకబడిన తరగతులకు, స్త్రీలకు ప్రాధాన్యమివ్వాలని మెమోరాండం

హైదరాబాద్, ఏప్రిల్ 6

ఆంధ్రప్రదేశ్‌లో లేడి డాక్టర్ల కొరత ఉన్నందున వైద్యకళాశాలల్లో మహిళలకు ఎక్కువప్రోత్సాహమివ్వాలనీ పురుషులు, మహిళలమధ్య సీట్లకోటా విభజిస్తూ వెనుకబడిన తరగతులనుండి వచ్చే మహిళలకు ప్రాధాన్యం కల్పించాలనీ శ్రీ ఎ ఆర్. పిచ్చయ్య (పుల్లంపేట) ముఖ్యమంత్రికి ఒక మెమోరాండం అందజేస్తూ కోరారు. జనరల్ సీట్లకు తగినంతమంది అభ్యర్థులు లేకుంటే వాటిని వెనుకబడిన తరగతుల నుండి వచ్చిన వారికి ఇవ్వాలని కూడా ఆయన సూచించారు.

రాయలసీమ, విశాఖపట్నం, శ్రీకాకుళం మున్నగు వెనుకబడినప్రాంతాల నుండిగల వెనుకబడిన తరగతులవారికి ఎక్కువసీట్లు వైద్యకళాశాలలలో కేటాయించడంద్వారా కొంత రియాయతీ చూపించాలని కూడా శ్రీపిచ్చయ్య కోరారు. ఈ ప్రాంతాల్లో ఇతోధిక వైద్యసౌకర్యాలనుకూడా ఆయన అర్థించారు.

మహారాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ

బొంబాయి, ఏప్రిల్ 6

క్రొత్తగా ఏర్పడబోయే మహారాష్ట్ర రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 21 న సమావేశమై తన నాయకుని ఎన్నుకొంటుంది. అతనే నూతన రాష్ట్ర మంత్రి మండలిని ఏర్పరుస్తారు.

ఎం.బి.బి.ఎస్. ప్రథమలో కనీసం 50 శాతం సీట్లు కాలేజీలలో ఏడాది కన్న ఎక్కువ కాలం చదివిన వారికి కేటాయించడం మంచిదంటూ శ్రీ పిచ్చయ్య పి. యు. సి. అభ్యర్థులను చేర్చుకొనే పద్ధతిలో మార్పును ప్రతిపాదించారు.

షెడ్యూల్డు కులాలు, కొండజాతుల వారికి కేటాయించిన సీట్లకు ఎవరూ అభ్యర్థులు లేకపోతే వాటిని ఆ తరువాత పరిగణింపదగిన వెనుకబడిన వర్గాలకు కేటాయించాలని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో పి.యు.సి. ఎం.బి.బి.ఎస్. ప్రథములకుగాను 800 సీట్లున్నాయి. ఇవి చాలవనీ 60-61 నుండి అయినా విశాఖపట్నం మెడికల్ కాలేజీ సీట్లు 125 నుండి 200కు, గుంటూరు కాలేజీ సీట్లు కూడా అలాగే 200కు, కర్నూలు వైద్యకళాశాలసీట్లు 50 నుండి 100కు, తిరుపతి వైద్యకళాశాలలో సీట్లు 100కు పెంచాలని ఆయన కోరారు.

సిద్ధమకరధ్వజంమాత్రలు

నరములకు పటుత్వము, కండపుష్టి, బలముకలుగజేయును

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, అలమూరుపోస్టు, తూ. గో. జిల్లా.

ఆంధ్రదేశమందు ముఖ్యపట్టణములలో35బ్రాంచీలు40ఏజన్సీలుగలవు

హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్, సికిందరాబాద్ బ్రాంచ్: 7-2-18, హిస్సమ్‌గంజ్ రోడ్, పాత పోలీస్ స్టేషన్ ఎదుట.

బర్మా ప్రభుత్వ విదేశాంగ విధానం

నూతన ప్రధాని యును వివరణ

రంగూన్, ఏప్రిల్ 6

బర్మా నూతన ప్రధాని యును నేడు బర్మా పార్లమెంటులో ప్రసంగిస్తూ తన ప్రభుత్వపు విదేశాంగ విధానాన్ని స్పష్టంచేశారు. తటస్థ విధానం, ఏ కూటమితోను సంబంధించని వ్యవహరణ, ప్రపంచ శాంతి సాధనకృషి, ఐక్యరాజ్యసమితిని బలపరచడం బర్మా ప్రభుత్వ విదేశాంగవిధానముగాఆయన చెప్పాడు.

బర్మా-చైనాలమధ్య ఇటీవలసాగిన సరిహద్దు ఒప్పందంవలెనే ఇండియా-చైనాలుకూడా స్నేహ పూర్వకంగా సరిహద్దు తగాదాల్ని పరిష్కరించుకోవాలని బర్మా ప్రధాని యును ఆశించాడు.

బర్మా పార్లమెంటులో ఆయన 90 నిముషాలపాటు పాలసీ ప్రకటన చేశాడు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం పొడిగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఈ సంవత్సరము డిసెంబరుతో ముగియగల ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని మరికొంతకాలము పొడిగిస్తూ బిల్లు పార్లమెంటు వర్షాకాల సమావేశములో ప్రవేశపెట్టబడగలదు. ముఖ్యమంత్రులంతా యీచట్టము పొడిగింపు అవసరమన్న అభిప్రాయము వెల్లడించారట. 1947 నుండి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టముక్రింద కేంద్రానికి రాష్ట్రానికి అధికారాలు ఉంటున్నాయి.

ఆంధ్రసారస్వత పరిషత్తు ఆధ్వర్యాన ఏప్రిల్ 8వ తేదీ సాయంత్రము 6 గంటలకు పరిషత్కార్యాలయంలో దేశోద్ధారక వర్ధంతి స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, జస్టిస్ భీమశంకరం, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డి, మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ పళ్ళంరాజు, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రసంగిస్తారు.

హైదరాబాద్ పిలుపు

మీ బాధల నివారణకొఱకు



కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, వెత్తురు చెడిపోవుట, బోదకాళ్ళు, లుకోడర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్ర వ్యాధి మొదలగు దీర్ఘ వ్యాధులనిర్మూలనకు-

హైద్రాబాదునందు ప్రతి నెల 9 వ తేదీ (సా॥ 3-0 నుండి 7-30 గం॥) షాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్లక్ష్యతాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

కెమెరా రు. 5/- లు మాత్రమే



10 సం॥ గ్యారంటితో ఫైన్ విధానముగల ఆకర్షణీయమైన ఫోల్డింగ్ ఇంగ్లీషు కెమెరా రు. 5/- లకు పొందగలరు.

పోస్టేజి రు. 1-25 న. పై. అదనము.

గమనిక:- మా కాశ్మీర్ సెంటు ప్రచారము కొరకు ఈ స్కీము యొక్క ఉద్దేశము వీరు నచ్చని యెడల, డబ్బు గ్యారంటీగా వాపసుచేయబడును.

Indian Chamber of Science Photo Goods Dealers (G. P. H.) Jullander- 3.

శార్వరి సం॥చైత్రశుక్ల పంచదశీపూర్తి ఆశ్లేష సా 4-51 ఉత్తర 6-34 వరకు తె వ 5-23 నుంచి

(శాలివాహన శకము: 1882-1882) 1960 ఏప్రిల్ 7 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 7

గురువారము

"బలవద్రిపులు ప్రయోజనములకై లోబడుట గల్గుఁ బొలముల నేనుంగులు దీమంబుల పజ్జఁ దగిలి నెట్టన పట్టువడిన క్రియఁ జతురమతీ!"

-భారతము (శాంతి)

తెలంగాణలో వైద్య, విద్యా సౌకర్యాలు

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖా మంత్రిగారు యీవారము వరంగల్ వెళ్ళివచ్చినారు. ఆ నగరమున వారికి పౌర సన్మానము జరిగినది. ఆ సందర్భమున వారు ప్రసంగించుచు తెలంగాణ ప్రాంతములో వైద్య సౌకర్యాలు, విద్యా సౌకర్యాలు పెంపొందించవలసిన అవసరము యెంతయో కలదని ఉద్ఘాటించినారు. పోచంపాడు ప్రాజక్టు వలన తెలంగాణ ప్రాంతానికి అధిక ప్రయోజనము సమకూరగలదనికూడ ఆ సందర్భమున వారు ఉద్ఘాటించినారు. ఈ సమస్యలను గూర్చి మేము అనేక పర్యాయములు యింతకుముందు సంపాదకీయముగా ఉద్ఘాటించియున్నాము. ఆరోగ్య మంత్రిగారు తెలంగాణ అవసరాలను గమనించి యీ ప్రాంత అభివృద్ధినిగూర్చి వెల్లడి చేసిన అభిప్రాయాలు గమనించదగియున్నవి.

తెలంగాణము సర్వ విధాల వెనుకబడిన ప్రాంతము. రెండు నూర్ల సంవత్సరాలమధ్యయుగపు నిరంకుశ ప్రభుత్వ పరిపాలన క్రింద తెలంగాణ ప్రజలు ఆర్థికముగా చితికిపోయినారు. ఈ ప్రభావము సాంఘిక, విద్యారంగములమీదకూడ ప్రస్ఫుటముగా గోచరించుచున్నది. అందుచేత యీ ప్రాంత అభివృద్ధినిగూర్చి ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసిన అవసరము యెంతయో కలదు. వెనుకపడిన ప్రాంతమును అభివృద్ధి చేయవలెనని కోరుటలో సంకోచించవలసిన అవసరము లేదు; ఇందులో ప్రాంతీయ దురభిమానము యేమియును లేదు; వెనుకపడిన ఒక ప్రత్యేక ప్రాంతమునుఅభివృద్ధి చేయవలెననిఉద్ఘాటించినందువలన యితరప్రాంతాలను ద్వేషించుట యెంతమాత్రము కాజాలదు. ప్రతివారును తమ అభివృద్ధిని కోరుట సహజమైన పరిస్థితి. ఈమధ్య కొన్ని వారాలక్రింద ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్కుల మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు జేసిన ఒక ప్రసంగములో పైన పేర్కొనిన అంశములను ఉద్ఘాటించుచు, వెనుకపడిన తెలంగాణ ప్రాంతమును అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను చక్కగా వివరించియున్నారు. అన్ని ప్రాంతాలు సంపూర్ణముగా అభివృద్ధి చెందినప్పుడే మొత్తము రాష్ట్రము యొక్క శ్రేయస్సు సాధ్యము కాగలదు. కావున తెలంగాణ ప్రాంత అభివృద్ధినిగూర్చి గడచిన రెండు శతాబ్దాల చరిత్రను దృష్టిలోనుంచుకొని అత్యంత సానుభూతితో, శ్రద్ధతో కృషి చేయవలసిన ఆవశ్యకత కలదు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యమంత్రి గారు వరంగల్ వైద్యకళాశాల విద్యార్థుల సమావేశములో ప్రసంగించుచు చేసిన మరొక ఉపన్యాసమున "...ఒక్కొక్క విద్యార్థి అయిదువేల రూపాయలు విరాళమిచ్చినందున ప్రభుత్వ కళాశాలకన్న ఎక్కువ సౌకర్యాలు యిక్కడ ఉండవలసియున్నవి. ఈ సంస్థను సుస్థిరమైన పునాదులమీద నిలుపవలసియుండును. ఈ కళాశాల అవసరాలను తీర్చగలుగునట్లుగా జిల్లా ఆసుపత్రిని అభివృద్ధిపరచు చర్యలు తీసికొనబడగలవు" అని తెలిపినారు. మంత్రిగారు వెల్లడి చేసిన అభిప్రాయము ప్రకారము వరంగల్ జిల్లా ఆసుపత్రిలో తగు అభివృద్ధి జరుగగలదనియు, తెలంగాణ ప్రాంత దవాఖానాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించబడగలవనియు ఆశించుచున్నాము. ఈప్రాంతమునందలి దవాఖానాలలోకనుపించుచున్న లోటులను కొంతకాలము క్రింద మేము వివరించియున్నాము. ఔషధాల కొరత, సరియైన పరికరాల లోటు, నిపుణులైన వైద్యులు లేకపోవుట మొదలైనవి తెలంగాణ ప్రాంతమునందలి దవాఖానాలు యెదుర్కొనుచున్న యిబ్బందులు. ఈ సంవత్సరము బజెటులో యీ ప్రాంత పు దవాఖానాల అభివృద్ధి కొరకు ప్రత్యేకముగా కొంత సొమ్ము కేటాయించబడినది. ఈ కేటాయింపు యీ దవాఖానాల అభివృద్ధి ఆవశ్యకతను నిరూపించుచున్నది. ఈ డబ్బు పూర్తిగా, చక్కగా వినియోగించుకొనుట జరుగగలదనియు, తెలంగాణ ప్రాంతమునందలి దవాఖానాల సంఖ్యను పెంచి, ప్రజల వైద్య అవసరాలను తీర్చుటకు ప్రత్యేక శ్రద్ధ తీసికొనుట జరుగగలదనియు విశ్వసించుచున్నాము.

ప్రపంచ ఆరోగ్య దినం:

"మలేరియానిర్మూలన ప్రపంచానికే సవాలు"

తృతీయ ప్రణాళికాంతానికి జాడ్యాన్ని తుడిచిపెట్టేందుకు ప్రచారం

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 వ తేదీ జరుపుకునే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 1948 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనావళి అమలులోకి వచ్చిన వార్షికోత్సవాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరపు ప్రపంచ ఆరోగ్య దినం ముఖ్యంగా మానవాళికి పెనుభూతంగా తయారయినమలేరియాకు కేటాయించి దీని నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా ప్రచారంచేయ తలపెట్టబడింది. "మలేరియా నిర్మూలన - ప్రపంచానికే సవాలు" అన్న నినాదాన్ని ఎన్నుకున్నారు. చరిత్రలో ఇంతకు మునుపెన్నడూ దేశదేశాలు ఒక్క జబ్బుకు గాను ఇంత పెద్ద ఎత్తున తమ ప్రయత్నాలను సమీకరించటం జరుగలేదు. ఒక్క వ్యతిరేకాభిప్రాయం కూడ పొటమరించకుండా ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాలు 90 న్నీ యీ జాడ్యాన్నిప్రపంచావనినుండేపూర్తిగా నిర్మూలించగలటానికి తమతమ జ్ఞానాన్ని వస్తు సంపదను సమైక్య పరచ నిశ్చయించాయి. ఈ బ్రహ్మాండమైన ప్రయత్నావశ్యకతను అందరు ప్రజల గృహాలకు అందేలా ప్రపంచ దినోత్సవం నెరవేరుస్తుందని ఆశించబడుతోంది.

మలేరియాముందు దేశభవిష్యత్తుకు కారణ భూతులయిన పిన్న వయస్కులపై ప్రభవిస్తుంది. 10, 15 శాతము వరకు బాల్య మరణాలు సంభవించటానికి ఈ జబ్బే కారణం. కొన్ని ప్రాంతాలకు ప్రాంతాలనే నిర్మానుష్యం కూడ చేస్తుంది యీ రోగం.

మలేరియా ఎలా వ్యాపిస్తూ వుంది, ఏదోమల కారణమయింది మనకీనాడు తెలుసు మనిషి శరీరంలో మలేరియా క్రిమి ఏ రకమయిన మార్పును తెస్తూ వున్నది, చివరికి జ్వరరూపంలో మనిషి ఎలా మృత్యువువాతలో పడుతున్నదీ కూడ మనకు తెలుసు. దోమల నుశాసనం చేయటంలో తీవ్రమయిన మార్గాలు కనుగొన్నాం. మానవ శరీరంలో ప్రవేశించిన క్రిమిని జయప్రదంగా నివారించటానికి గల మందులు మనకున్నాయి. మలేరియాతోపోరాడటానికి కనుగొన్న పద్ధతులు పోను పోను శక్తిమంతము, తక్షణ నిరోధకారులు అవుతున్నాయి.

మలేరియాను నిర్మూలించటములో ప్రపంచోద్యమ ఉద్దేశం - ప్రపంచావనిలోని 148 దేశాలు లేక ప్రాంతాలలోని 120 కోట్ల జనాభాను పూర్తిగా, నిరవధికంగా ఈ జాడ్యం నుండి తప్పించటమే. ఎన్నో రకాల శిక్షణ కార్యకర్తలను అధిక సంఖ్యలలోనూ, అధిక వస్తు సరఫరాలను, తగినంత ఆర్థిక పెట్టుబడిని, సమర్థనీయమయిన పరిపాలనా యంత్రాంగం కావాలని యీఉద్యమం పిలుపు నిచ్చింది. ఏదోఒక స్థాయిలో ఈ నాడు కొనసాగించబడుతూవున్న మలేరియా వ్యతిరేక చర్యలు ప్రపంచ చరిత్రలోనే ఎన్నడూలేనంతగా బ్రహ్మాండంగా సమన్వయ పరచి ప్రజారోగ్య కార్యక్రమంగా రూపొందించ బడింది. 13 దేశాలలో మలేరియా కేసులు చాలవరకు తగ్గించబడ్డాయి. ఈ దేశాలలో ప్రస్తుతం ఎక్కడో ఒక కేసు లేక బయటనుంచి ప్రవేశించినదన్నా గావాలి.

వేలకొలదిసంవత్సరాలు మలేరియా అనూహితమయిన శ్లేష్మంగానే వుండిపోయింది. ఇది సుందర దగుంటలు, ఇతర అనారోగ్య పరిసరాలతో సంబంధించి వుందని అంటారు. పొరుదల లేని మురికి నీటి నుంచి వచ్చే దుర్వాసన కూడ ఇందుకు కారణం అన్నారు. ఈ అనూహ్యమైనదానిని మొదటిసారి భేదించినది 1880 లో లావెరాన్ అనే ఫ్రెంచి దేశీయుడు. మలేరియాకు కారణం క్రిమి రూపకమేనని ఆయన కనిపెట్టాడు. 1897 లో రోనాల్డు రాస్ అనే బ్రిటిష్ వైద్యుడు ప్రథమంగా మలేరియా రోగి రక్తమే త్రాగిన ఒక అనోఫిలస్‌దోమ రక్తంలో మలేరియా క్రిములను చూశారు. తరువాత సంవత్సరం ఈ వైద్యుడు మలేరియాక్రిమి పక్షినుండి దోమకు, దోమనుండి పక్షికి ప్రయాణంచేయగలదని చూపించారు. ఆతరువాత ఇటలీ శాస్త్రజ్ఞులు మానవ క్రిమిని అనోఫిలస్ దోమలు కలిగి వుంటాయని ఋజువు పరచారు.

అంతవరకుకూడ మలేరియా రోగులకు నింకోనా (దీని నుండే తదుపరి క్వినైన్ తయారుచేయబడింది)తోచికిత్స చేయబడేది. రక్తం తీయటంకూడ అవలంబించబడేది. పీలయినప్పుడల్లాప్రజలు దోమలబారినుండి తప్పించుకోటానికి అనారోగ్యమయిన ప్రదేశమని నమ్మినపుడు, ఇతర ప్రదేశాలకు తరలిపోయేవారు. దానికి అసలు కారణం మాత్రం తెలిసేది కాదు. నీటి పారిశుద్ధ్యము, బురదనీటి పారుదల అవకాశాలు సమకూర్చుకునేవారే ద్వితీయప్రపంచ యుద్ధంవరకు, ఇందుకుఉపయోగించిన పద్ధతులేమిటంటే పైరత్రమ్ అనే మందును చల్లటం ద్వారా గుడిసెలలోని దోమలను చంపటం; కిరసనాయిలు, పారిస్ గ్రీస్ వగైరాల పదార్థాలతో దోమ గుడ్లను నాశనం చేయటం.

ఈ పద్ధతులు ఆచరించటం చాల కష్టమూ, ఖర్చుతో కూడుకొనివున్నాయి. ఎందుకంటే దోమ సంతానానికి తావుగా వున్న ప్రతి చిన్న కుంటను కూడ యీపద్ధతులక్రిందికి తీసుకురావాలి. అంతే గాకుండా, ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక వెల్లడించినట్టు, ఇలాంటి చర్యలు కొన్ని ఆర్థిక ఇతర విలువల స్థాయిలలో వున్న సమాజాలలోనే కొనసాగించ వీలవుతుంది. క్లుప్తముగా చెప్పాలంటే అంతస్థులు గల కొన్ని వర్గాలుమాత్రమే అభిలషణీయమయిన చికిత్స పొందుతాయి. ఎందువల్లనంటే వీరు అధికోత్పత్తి గల వ్యవసాయ భూమి మీద లేక గనులు, పారిశ్రామిక ప్రాంతాలలోనూ లేక సైన్యాలు నివసించే ప్రదేశాలలోనూ వుంటారు గనుక. దీనికి సహేతుకంగా దేశపు మలేరియా పటంలో చుక్కలు పెట్టినప్రదేశాలే అదుపులోవున్న ప్రాంతాలను నివేదిక వెల్లడించింది.

డి.డి.టి.

డి.డి.టి.కనుగొనటంవల్ల నేద్వితీయ ప్రపంచయుద్ధానంతరం మలేరియాతో పోరాడేదృష్టిపూర్తిగామారిపోయింది. డి.డి.టి.నికనిపెట్టినస్విస్ జాతీయుడు, పాల్ ముల్లర్. ఇందుకు ఈయనకు నోబెల్ బహుమతికూడా ప్రాప్తించింది దీనితో మలేరియా అదుపుకు తేలిక చర్య ఒసగింది. మనిషిరక్తం పీల్చిన తరువాత దోమలుఇంటిలోపలి గోడల మీద విశ్రాంతితీసుకుంటూ వుంటాయి వాటిమీద యీ డి.డి.టి.ని చల్లాలి. ఈవిషం దోమలనుచంపేస్తుంది అప్పుడు మలేరియారోగులకు వైద్యచికిత్సచేసి, రోగవ్యాప్తిని ఆపుచేయటానికి దారి తీయాలి.

మొట్టమొదట 1951లో "మనం వాడేమందు పనిచేయడం లేదు" అన్న ఆర్తి వినబడింది. దోమ యీ మందుకు తట్టుకొంటున్నది. కాబట్టి 1955లో మెక్సికో నగరంలో జరిగిన 8వ ప్రపంచ అవార్డ మహాసభలో ప్ర. ఆ. సంస్థలో సభ్యులయిన ప్రభుత్వాలు మలేరియాను సర్వవిధాలా యెదుర్కొనటానికి నిర్ణయించాయి. మలేరియాను వ్యాపింపచేసే రకం దోమలన్నీ యీ మందుకు తట్టుకొనడం ఆరంభించకముందే ఆ వ్యాధి ప్రపంచంలోలేకుండా చేయవలసిన అవసరం యేర్పడింది.

నీళ్ళలో తగినంతమందు కలపకపోవటంవల్లనే యీదోమలు వానికి తట్టుకొనగలుగుతున్నాయని విశ్వసించబడుతున్నది. ఐతే యిందుకు యితర సిద్ధాంతాలుకూడా వున్నాయి. కాబట్టి ప్రస్తుతంమలేరియాతో బాధపడుతున్న వారికి నయమయేవరకు మలేరియాను వ్యాప్తిచేసే దోమలను పూర్తిగా సంహరించి తద్వారా యీవ్యాధి వ్యాప్తిని అరికట్టడమే యీనిర్మూలన విధానం ముఖ్యాంశం. ఆతరువాత ఆదోమలు వచ్చినా అవి వ్యాధిని వ్యాపింపచేయటానికేమీ ఉండదు.

మలేరియా నిరోధకకార్యక్రమం, మలేరియా నిర్మూలన కార్యక్రమాల మధ్య ఒక ముఖ్యమయిన భేదమున్నది. రెండవకార్యక్రమం విషయంలో పని మొత్తంగాచురుగ్గా సమర్థంగాజరగాలి నిర్మూలనచర్యలు జరిపేకాలం పరిమితమయినది. జల్లెమందు ఘాటుగా ఉండి దోమలు త్వరగా చనిపోయేలా చూడటం మిక్కిలి ముఖ్యం. ఆకాలం ముగిసేలోపున వ్యాధి ఒకరినుంచి ఒకరికిసంప్రాప్తంకాకుండాజాగ్రత్తపడాలి ఇది సాధించినవాడు, డి.డి.టి.చల్లడం అయిన పిదప మలేరియాదోమలు మళ్ళీవచ్చినా, మళ్ళీ మలేరియా వ్యాపించే ప్రమాదం ఉండదు. లేకపోతే రెండవసారి మలేరియా ప్రబలవచ్చు; లేదా క్రమేపీ ఒకప్రదేశంలో స్థిరపడవచ్చు.

ఈవిధంగా మనుషులకు కొత్తగా మలేరియా రాకుండా చూసుకుంటూ కొత్తగాకాని యింకా యీవ్యాధితో బాధపడేవారెవరేనా ఉన్నారేమో పరిశీలించి ఆధునిక మలేరియా నివారణ మందులను వాడి వారికి నయంచేసుకోవాలి. దీనిని సాంకేతిక పరిభాషలో "సర్వెలన్స్" అంటారు.

తీవ్రంగా మందుజల్లే మొదటిఘట్టానికి "అటాక్ ఫేజ్" అని పేరు. ఇది సాధారణంగా 4,5 సం॥రాలుంటుంది. తరువాతి ఘట్టానికి సంఘటిత ఘట్టం అనిపేరు. ఇప్పుడుమందుజల్లడం మానివేయబడుతుంది. కాని "సర్వెలన్సు" కనీసం మూడు సంవత్సరాలు కొనసాగుతుంది.

ఇంకా అటుతరువాత యీవ్యాధి స్థానిక హ్యాప్తిని అరికట్టి సత్ఫలితాలు సాధించినపిమ్మట, మళ్ళీ ఇది ఎక్కడైనా తలయెత్తుతుందేమోనని కనిపెట్టడం సాధారణ గ్రామీణ ఆరోగ్య సిబ్బంది బాధ్యత.

శక్తిమంతమైనఆధునిక "రెసెర్వెల్ క్రిమి సంహారులు అధికంగా తోడ్పడే యీపనులన్నిటినీమిక్కిలిసామర్థ్యంతో జరుపవలసివున్నది. అలస్యాలు తప్పనిసరిగా జరుగుతూవుంటాయి. కాని ఇవి ఇతర రంగాలలో లాభదాయకం అయితే కావచ్చు గాని మలేరియా నిర్మూలన విషయంలో మాత్రం పరిమాదకరాలు.

ఈవిషయాలు ఎప్పటికప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థచే ఏర్పాటు చేయబడినగోష్ఠులు,మహాసభలద్వారా పరిపాలకులదృష్టిలోనికి తేబడుతున్నవి. 1959 మార్చిలో కొత్తఢిల్లీలో జరిగిన మూడవ ఆసియా మలేరియా మహాసభ పెక్కు ఉపయోగకరమైన అంశాలను చర్చించి మిక్కిలి ముఖ్యమైన నిర్ణయాలను తీసుకొన్నది.

ఆర్థిక నష్టం

ఆగ్నేయ ఆసియా దేశాలలో మలేరియావల్ల మొత్తం ఎంత ఆర్థిక నష్టం సంభవిస్తున్నదో రొక్కం రూపంలో చెప్పడం కష్టం. స్థూలముగా ఇదివరలో ప్రతి సంవత్సరం దాదాపు ఇరవైకోట్ల మందికి మలేరియా వస్తున్నదని చెప్పవచ్చును. ఇందువల్ల ఏటా దాదాపు 125 కోట్ల డాలర్ల వేతనాలు నష్టమవుతాయి. మలేరియా బాధితులలో నాలుగోవంతు వేతనాలు సంపాదించుకునే వారనుకొని, వారు పూర్తిగా ఆరు రోజులు పనిచేయలేక పోయారనుకుంటే యీ నష్టం వస్తుంది.

సంవత్సరం మిగతా కాలంలో జవసత్వాలు పోయినందున వారి పని నాలుగోవంతు తగ్గగలదని అనుకోవచ్చు. సగటు కార్మికుడు ఏడాదికి రెండు వందల రోజులు పనిచేస్తాడనుకుంటేసామర్థ్యపు నష్టంకూడా హెచ్చుగానే వుంటుంది.

భారతదేశంలో 1947కి పూర్వం ఏటా రమారమి పదికోట్ల మందికి మలేరియా వచ్చేదనిన్నీ, ఇందులో పది లక్షల మందికి పైగా చనిపోయేవారని అంచనా. 1947లో దేశ విభజనతో ఏటా మలేరియా వచ్చేవారిసంఖ్య ఏడున్నర కోట్లకు తగ్గినది. భారతదేశంలో ఏటా సంభవించే 55 లక్షల మరణాలలోనూ, సరిగా సగం జ్వరంవల్లసంభవిస్తాయి. ఇందులో దాదాపు 8 లక్షల మంది ప్రత్యక్షంగా మలేరియావల్ల మరణిస్తారని చెప్పబడుతున్నది. మరొక అంతమంది పరోక్ష కారణాలచే మరణించవచ్చు. ఈ వ్యాధి ప్రబలే సంవత్సరాలలో యీ అంకెలు 50-100 శాతం మించుతాయి. 1947లో వ్యవసాయ, పారిశ్రామిక వస్తూత్పత్తులూ, వేతనాల నష్టం వగైరాలవల్ల మొత్తం రూ. 1100 కోట్లు నష్టం అని అంచనా వేయబడింది.

భారతదేశంలో 1900 నుంచి 1945 వరకు మలేరియా నిరోధక చర్యలు తీసుకొనబడినవి.

మద్రాసు రాష్ట్రంలో గరిష్ఠ భూవసతి 30 ఎకరాలు

శాసన సభలో బిల్లు ప్రతిపాదన

మద్రాసు, ఏప్రిల్ 6

ప్రతివ్యక్తి లేదా ఐదుగురు గల కుటుంబం ఉంచుకొనగల గరిష్ఠ భూవసతిని 30 ఎకరాలుగా నిర్దేశిస్తూ యీవేళ మద్రాసు శాసన సభలో రెవెన్యూ మంత్రి శ్రీ ఎం. ఏ. మాణిక్యవేలు బిల్లు ప్రవేశపెట్టారు.

ఐదుగురికి మించి ఉన్న కుటుంబమైతే అదనముగా గల ప్రతి ఒక్కరికీ ఐదేసి ఎకరాలు చొప్పున పరిమితి నిర్దేశించబడింది కూడా.

ఈ బిల్లు ప్రకారం కుటుంబంలోని సభ్యులకు విడివిడిగాగాని, కొందరికి కలిసి సమష్టిగాగాని లేదా అందరికీ కలిపిగాని ఉన్న భూమి అంతా ఆ కుటుంబానికి గల భూమిగానే పరిగణించబడుతుంది. ఏదైనా కంపెనీ, సహకార సంఘం, సంస్థ మున్నగు వాటికి భూములుంటే వాటికి చెందిన వాటాలు గనుక ఎవరికైనా ఉంటే అవికూడా కుటుంబానికి లేదా ఆ వ్యక్తికిగల భూమిని లెక్క తీసుకొనేప్పుడు అంచనాకు తీసుకోవాలి.

కొన్ని పరతులకు లోబడి స్త్రీ మట్టుకు తన స్త్రీ ధనంగా గరిష్ఠ పరిమితికి మించి మరో 10 ఎకరాలు ఉంచుకోవచ్చు.

కుటుంబం మొత్తంమీద 60 ఎకరాలకు మించి ఉండరాదు. తనకున్న భూ విపరాలు ప్రతివారూ 90 దినాల్లోగా ప్రభుత్వానికి అందజేయాలి.

ప్రభుత్వం స్వాధీన పరుచుకునే అదనపు భూమికి నష్ట పరిహారం ఇలా ఉంటుంది:

(1) సాలుసరి ఆదాయం 5 వేలకు మించకుంటే అంతకు 12 రెట్లు, (2) 5 వేల పైబడి 10వేల లోపు ఆదాయం ఉంటే 11 రెట్లు, (3) 10 వేల పైబడి 15వేలలోపు ఆదాయానికి10రెట్లు (4) 15 వేల పైబడి సాలుసరి ఆదాయపు భూమికి 9 రెట్లు.

ఇండియా - పోర్చుగల్ వివాదంపై తీర్పు

వచ్చే వారంలో సంభవం

దిహేగ్, ఏప్రిల్ 6

ప్రస్తుతం అంతర్జాతీయ న్యాయస్థానం విచారణలోఉన్న ఇండియా-పోర్చుగల్ వివాదంపై వచ్చేవారం తీర్పు ఇవ్వబడుతుందని తెలుస్తున్నది.

ఈ కేసు ఉన్నంత క్లిష్టమైనకేసు ఇంతవరకూ యీ న్యాయ స్థానానికి రాలేదు. పైగా ఏకేసూ ఇక్కడ ఇంత కాలం విచారింపబడలేదు.

1955 డిసెంబరు 2న పోర్చుగల్ దరఖాస్తుతో కేసు విచారణ ప్రారంభమైంది.

వచ్చు. అప్పుడు కొత్తఢిల్లీలో భారత అమెరికా దేశాలమధ్య యీ విషయంలో ఒప్పందం జరిగింది. దానితో దేశంలో మలేరియా నిరోధానికి జాతి విస్తృతమైన కార్యక్రమంలో తొలి ఘట్టం ప్రారంభించడానికి వీలు కలిగింది. తొలి పంచవర్ష ప్రణాళికలో ఆరోగ్యాభివృద్ధిలో ఒక భాగంగా జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమాన్ని 1953 ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రిణి రాజకుమారి అమృత్‌కౌర్ ప్రారంభించారు. మలేరియా రావడానికి అవకాశంగల 20 కోట్ల మంది ప్రజలలోనూ 12న్నర కోట్ల మందికి రక్షణ కల్పించడానికై ఇది తలపెట్టబడింది. ఈకార్యక్రమానికి 1955-56తో అంతమయ్యే మూడు సంవత్సరాలలోనూ రూ. 15 కోట్లు ఖర్చు కావలసివుండెను. ఈ కార్యక్రమంలో యునీసెఫ్, ప్రపంచ ఆరోగ్యసంస్థ, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ వంటి అంతర్జాతీయ సంస్థల సహాయంతో ఆరంభించ బడింది

1953-54లో 84 మలేరియా నిరోధక యూనిట్లు నెలకొల్పబడినవి. ఇందువల్ల 527.7 లక్షల మందికి రక్షణ కలిగింది. 1954-55లో యూనిట్ల సంఖ్య సుమారు 110. రక్షణ కలిగిన జనాభా 795.9 లక్షలు 1955-56లో మొత్తం సుమారు 134 యూనిట్లు పని చేస్తున్నవి.

జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమం తొలి ప్రణాళిక సమాప్తి నాటికి దిగువ ఫలితాలు సాధించింది:

1. మలేరియా వ్యాధి రమారమి సగం తగ్గింది. 2 దేశం వివిధ ప్రాంతాలలో విస్తారమైన సారవంతమైన భూములు సాగుకులాయకు చేయబడినవి. 3. మలేరియా నిరోధక చర్యల కారణంగా వ్యవసాయం పనులు లాభకరంగా సాగడానికి ఎక్కువ మంది లభించారు. 4. ఢిల్లీలో డి.డి.టి. తయారీ యంత్రం ఒకటి స్థాపించబడింది. 5. ప్రణాళిక ఆరంభంలో మందుజల్లే స్టాండర్డు పరికరాలనుమనం దిగుమతి చేసుకోవలసి వచ్చేది. రెండు సంవత్సరాలలో యీ పరిశ్రమ స్వయం సమృద్ధమైన ప్రమాణీకృతమైన పరికరాలను తయారుచేయడంఆరంభించింది. 6. 80 మంది వైద్యాధికారులకూ, 13 మంది కీటక శాస్త్రజ్ఞులకూ, 430 మంది మలేరియా ఇనస్పెక్టర్లకూ, 30 మంది సాంకేతికులకు మలేరియా నివారణ విషయములో శిక్షణ ఇవ్వబడింది.

తొలి మూడు సంవత్సరాలలోనూ నిరోధక చర్యలు సత్ఫలితాలను ఇవ్వడమువలన ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో యీ కార్యక్రమాన్ని తీవ్రతరము చేయాలని 1955లో నిర్ణయించబడింది. మలేరియా ఎక్కువగా వుండే ప్రాంతాలలో నివసించే 20కోట్లమందికి పూర్తి రక్షణ ఇచ్చే ఉద్దేశముతో-నిరోధక యూనిట్ల సంఖ్యను 200 లకు హెచ్చించడానికి ప్రణాళికలో వసతి కల్పించబడింది.

ద్వితీయ ప్రణాళికా కాలములో 5 సంవత్సరాల కార్యక్రమము ప్రాథమిక పథకపై మలేరియా నిరోధక చర్యల అమలుకై రు. 27కోట్లు కేటాయించబడినవి. అయితే ప్రపంచములో వేరు వేరు ప్రాంతాలలో పెద్ద ఎత్తున జరిగే నిరోధక కార్యక్రమాల అమలులో గడించిన అనుభవము దృష్ట్యా మన విధానాలను మార్చుకోవలసి వచ్చింది. మూడు సంవత్సరాలకు గట్టి రక్షణ ఇవ్వబడిన ప్రజలలో మలేరియా క్రిములు అదృశ్యమైనట్లు తెలియడము ఒక కారణము. రెండవది కొన్నిప్రాంతాలలో మలేరియా వ్యాపింపజేసే దోమలు యీ మందుకు తట్టుకుంటూన్నట్లు తెలియడము.

ఇందులో మొదటి విషయము యీ వ్యాధిని నిర్మూలించే అవకాశాలను చూపగా రెండవది అత్యవసరముగా చర్య తీసుకోవలసిన అవసరాన్ని నిరూపిస్తున్నది.

నిర్మూలన గురించి తొలిసారిగా 1948లో ట్రాపికల్ మెడిసిన్ అండ్ మలేరియా నాలుగవ అంతర్జాతీయ కాంగ్రెస్‌లోనూ అటుపిమ్మట ప్ర. ఆ. సంస్థ రెండవ ఆసియా మలేరియా మహాసభలోను చర్చించబడింది. ఈ మహాసభ 1954లో ఫిలిప్పైన్స్‌లో జరిగింది. 1955లో 8వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ జాతీయ విస్తృత మలేరియా నిరోధక ప్రణాళికను తీవ్రతరము చేయుమని సభ్య ప్రభుత్వాలను కోరినది.

జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమము 1958 ఏప్రిల్‌లో ఆరంభించబడింది. ఇది దేశము వివిధ ప్రాంతాలలో నివసించే 39 కోట్ల మందికి రక్షణ కల్పించడానికి ఉద్దేశింపబడింది.

తృతీయ ప్రణాళిక ఆఖరు నాటికి మలేరియా నుండి నిర్మూలించాలన్నది యీ కార్యక్రమము ఆశయము.

మూడు ఘట్టాలు:- ఈకార్యక్రమం మొదటి ఘట్టములో ప్రతి

టెండరు నోటీసు

చింతలదీవిలో నున్న గవర్నమెంటు పశువుల ఫారమునకు ఆహారము సప్లయిచేయుటకు సీలు టెండర్లు

సకాలములో పశువుల ఆహారము గవర్నమెంటు పశువుల ఫారం, చింతలదీవి, కావలి తాలూకా, నెల్లూరు జిల్లాకు సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు కావలయును. టెండర్లు 1960 ఏప్రియల్ 25 వ తారీఖు సాయంత్రము 4 గంటల లోపల సూపరింటెండెంటు కార్యాలయమునకు చేరవలయును. దరఖాస్తు ఫారములు రు. 5-10 న. పై. చెల్లించి సూపరింటెండెంటు, గవర్నమెంటు పశువులఫారం, చింతలదీవి నుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారములు ఆఫీసు తెరచియుండు కాలములో అమ్మబడును. టెండరు ఫారములు ట్రాన్సఫరు చేయకూడదు. లైసెన్సు పొందిన వారు మాత్రమే దరఖాస్తులు పెట్టవలయును.

సూపరింటెండెంటు,
పశువులఫారం, చింతలదీవి.

వేలం నోటీసు

ఉస్మానియా హాస్పిటల్‌కు సంబంధించిన సైకిల్ స్టాండు 1960-61 యొక్క కాంట్రాక్టు 15 వ ఏప్రిల్ 1960 మధ్యాహ్నము 12 గం॥ లకు సూపరింటెండెంటు ఆఫీసునందు వేలం వేయబడును.

వేలం పాట పాడగోరువారు, పాట మొదలుపెట్టుటకుముందే రూ. 500/- (అయిదువందలు) "రెవెన్యూ డిపాజిట్టు" క్రింద స్టేటుబ్యాంకునందుగానీ గవర్నమెంటు ట్రెజరీనందు కట్టి, వేలం వేయు సమయమున చలానుతో హాజరుకావలెను.

ఈ వేలమునకు సంబంధించిన నిబంధనలు సదరు ఆఫీసునుండి పనిచేయు వేళలందు ఉదయం 10 గం॥ మొదలు సాయంత్రము 4 గం॥ వరకు పొందవచ్చును.

యమ్. బహదూర్ ఖాన్,
సూపరింటెండెంటు,
ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైద్రాబాద్-దక్కన్.

4 వ సంయుక్త వారము
మంచి వినోదకరమైన కుటుంబ చిత్రం.
పుష్పా పిక్చర్సు వారి: * పహిలీరాత్ *
తారాగణం: సోహరాబ్ మోడి, లలితాపవార్, సుధేశ్ కుమార్, నంద, రెహమాన్, జీవన్, శీలా కాశ్మీరి, జానీవాకర్.
దర్శకత్వం: పి. ఎల్. సంతోష్. సంగీతం: రవి. నిర్మాతలు: ఏ. ఏ. నడియాద్వాల.
ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-30 గం॥
(Trupix) —జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం!
దినేష్ ఫిలిమ్స్
సామ్రాట్
పృథ్వీరాజ్ చౌహాన్
(రాణీ సంయుక్తగాథ) (హిందీ)
నటీనటులు: తెరాజ్, అనితాగుహ, ఉల్లాస్, సప్రూ, బి. ఎమ్. వ్యాస్, షేమారీఫ్, సుందర్, పీలూవాజ్ మరియు చాంద్ ఉస్మాని.
రాయల్-హైద్రాబాదు నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ క్రిష్ణా-హైద్రాబాదు నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥
రేపటినుండి: చిత్రాటాకీస్-సికింద్రాబాద్.
[Trupix] —శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

బేటి రాత్రి నేటి రాత్రి
శారదా ప్రొడక్షన్స్ వారి
* మాకే ఆన్సా *
(వయోజనులకు మాత్రమే)
తా॥ నళినీజయవంత్, అజిత్, లలితాపవార్, అగా, కమ్మో, నిరంజన్ శర్మ.
ప్యాలెస్ - హైద్రాబాదు.
3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
మరియు లిబర్టి - నాందేడ్.
(Trupix) జనరల్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.

24 వ సంయుక్త వారము
శ్రీ ప్రొడక్షన్స్ వారి
శాంతి నివాసం
(తెలుగు)
తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య.
రీగల్ హైద్రాబాదు. శ్రీసాయి టాకీస్ బొల్లారం. ప్రేమ్ నల్గొండ.
(Nima) ఆటలు: 6-00 మరియు 9-30.

8 వ సంయుక్త వారం!
శ్రీ సారథి స్టూడియోస్ వారి
కులదైవం
(హైద్రాబాద్‌లో నిర్మించబడినది)
దీపక్ మహల్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.
(Trupix) — నవయుగ రిలీజ్.

రేడియో కార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 8 శుక్రవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె-వా. 7-15 టి. సులోచన: వీణ 7-40 గాంధీ చర్చ 8-00 అం-వా. 8-15 హిం- వా. 8-30 సుబద్ధసంగీత్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 హిందీలో స్త్రీల కార్యక్రమము 1-30 గీత్, భజన్ 1-50 తె-వా. 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉ వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 క్యా క్యా నకియా: హిరోయిన్ కి తలాష్ మే, రూపకము (ఉర్దూ), రచన: రషీద్ కురేషి 6-35 ప్రసార్ గీత్ 7-00 తె-వా. 7-15 గాంధీ చర్చ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 నిష్క్రమిస్తున్నపాత్ర, నాటిక రచన: త్రిపురనేని గోపీచంద్ 9-45 రామ్ మరాఠే: ఖయాల్ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 శాస్త్రీయ సంగీతం 1-30 హైదరాబాద్ ఎ వలె 2-00 టి. సులోచన: వీణ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, గ్రామ లక్ష్మి, స్త్రీల కార్యక్రమము, రంగులరాట్నం, పిల్లల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, విశేషాలేమిటి? చేయుగల విన్నపములు 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం. వా. 9-15 భక్తి ముకరందము, బృందగానము (ఎ.కె), 9-30 హైద్రాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357 1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. ప్రసార విశేషాలు, వాద్య సంగీతం 6-40 భక్తిరంజని. (హైద్రాబాద్ నుండి రిలే) 7-00 తె- వా, 7-15 హైదరాబాద్ వలె 7-40 గాంధీ చర్చ (హైదరాబాదునుండి రిలే) 8-00 అం- వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం అడగండి చెప్తాము, ఎ. సత్యనారాయణ, ఫిల్మ్‌గీతాలు 1-00 కె. లక్ష్మీ నారాయణ శాస్త్రి: వయొలిన్ 1-30 లలిత సంగీతం 1-50 తె- వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మద్రాస్ వలె 9-00 అం. వా, 9-15 రాగరసనము-అసావేరి 9-30 హైద్రాబాద్ వలె 9-45 కె. లక్ష్మీనారాయణ శాస్త్రి: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఒప్పందం ముగిసినా పాకిస్తాన్‌కు నీటిసప్లయి

ఇండియా తలంపునుగూర్చి లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

కాలువ నీటి సప్లయి తాత్కాలిక ఒప్పందము యీయేడాది మార్చి 31 తో అంతమైనప్పటికీ ప్రస్తుతానికి యథాతథంగా పాకిస్తాన్‌కు నీటిని సప్లయి చేయడానికి ఇండియా తలపోసినట్లు నేడు లోకసభలో ఇరిగేషన్ మంత్రి వాఫిజ్ మహ్మద్ ఇబ్రాహీం ప్రకటించారు.

ఇంకా వాషింగ్‌టన్‌లో ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యాన కాలువ నీటి సప్లై సమాలోచనలు సాగుతున్నాయనీ, ఒప్పందం కుదరడానికి ఆలస్యము జరిగినమాట నిజమేననికూడా ఇబ్రాహీం అన్నారు.

అయూబ్ ఖాన్ ప్రసంగాల్లో ఎన్నో పేర్కొన్నారనీ అవన్నీ లెక్కింపబడే వీలులేదనీ అలాగే కాశ్మీరుసమస్యకూ కాలువ నీటి తగాదాకూ ఏమీ సంబంధము లేదనీ మరో ప్రశ్నకు ప్రధాని నెహ్రూ జవాబిచ్చారు.

రాకపోకలు

దేవాదాయ ధర్మాదాయాలు, సహకార శాఖల మంత్రి, శ్రీ కల్లూరి చంద్రమౌళి 8 వ తేదీ రాత్రి బయలుదేరి పిఠాపురం వెడతారు. అక్కడ నుండి శ్రీకాకుళం, శాలిహుండం, అరసవల్లి, ముఖలింగం, నరసన్నపేట, గరివిడి, బొబ్బిలి, సీతానగరం, విజయనగరం పర్యటించి, ఏప్రిల్ 13 వ తేదీ మధ్యాహ్నం హైద్రాబాదుచేరుతారు.

పి డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు 8 వ తేదీ ఉదయం విజయవాడ వెళ్ళి గుడివాడ, మోటూరు, బంటుమిల్లి, మచిలీపట్నం, పులిగడ్డ, సంగమేశ్వరం, కోడూరు, కూడాలి, గుంటూరు, ఏలూరు, చిన్నాయిగూడెం, కొవ్వూరు, పిఠాపురం, కాకినాడ, జిన్నూర్లలో పర్యటించి 16 నుండి 22 వరకు పాలకొల్లులో మకాం చేస్తారు.

ఆహార మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి 8వ తేదీ ఉదయం ఖమ్మం మెట్టు వెళుతారు. కామేపల్లి, ఇల్లెందు కొత్తగూడెం, కురవల్లి, తాట్లపాడు, పిండిప్రోలు, పీరోలు గ్రామాల్లో పర్యటించి 10 వ తేదీ రాత్రికి హైద్రాబాద్ వస్తారు.

పశుసంవర్ధక మంత్రి శ్రీ ఎం. నరసింగరావు 9 వ తేదీ సాయంత్రం నిజాంసాగర్, మదనూర్ లకు వెళుతారు. బోధన్, నిజామాబాద్ లుకూడా పర్యటించి 12వ తేదీ రాత్రి హైద్రాబాద్ చేర్తారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి 11 వ తేదీ మధ్యాహ్నంనిజామాబాద్ జిల్లా భీమగల్లు వెళ్ళి అదేరాత్రి తిరిగివస్తారు

.....

హిందీ ప్రచారసభ హైద్రాబాదు

ప్రవేశ, ప్రథమ ఫలితాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 6

హిందీ ప్రచారసభ (హైద్రాబాదు) వారు గత ఫిబ్రవరిలో జరిపిన ప్రవేశ పరీక్షలో ప్రథమ తరగతిలో మెరిట్ వారిగా శ్రీ మంగళగిరి గోవిందరావు (విజయవాడ) ప్రథమ స్థాయిలో, శ్రీ గోజే అంజేశ్వరరావు (వరంగల్) ద్వితీయ స్థాయిలో, శ్రీ పి. వినోద బాబు (విజయవాడ) తృతీయ స్థాయిలో ఉత్తీర్ణులయ్యారు

ప్రథమ పరీక్షలో ప్రథమ తరగతియందు కుమారి శశికళాదేవి (వైదికాశ్రమము, బేగమ్‌పేట) ప్రథమ స్థాయిలో, శ్రీ ఎ.ఎల్. నారాయణరెడ్డి (బొల్లారం) ద్వితీయ స్థాయిలో, శ్రీ విష్ణుదాస్ భుటాడా (హైదరాబాదు) తృతీయస్థాయిలో, శ్రీ ఆర్. ప్రేమ్ కుమార్ (సిరిసిల్ల) చతుర్థస్థాయిలో ఉత్తీర్ణులయ్యారు.

(స్థలాభావమువల్ల పూర్తిగా ఫలితాలు ప్రచురించజాలక పోతున్నాం.)

టీచర్ల పిల్లలకు హాస్టల్

ఆదిలాబాదు జిల్లాపరిషత్తు నిర్ణయం

ఆదిలాబాద్, ఏప్రిల్ 6

సెకండరీపాఠశాలల్లో చదువుతున్న ఎలిమెంటరీ పాఠశాలోపాధ్యాయుల పిల్లల నిమిత్తం సబ్సిడీ యివ్వబడినిర్వహింపబడే ఒక హాస్టలును ఏర్పాటు చేయాలన్నప్రతిపాదనను ఆదిలాబాదు జిల్లా పరిషత్తు విద్యాస్థాయీసంఘము ఆమోదించింది. ఈ ప్రతిపాదనను పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి ప్రవేశపెట్టారు. సమావేశానికి కలెక్టరు అధ్యక్షత వహించారు.

ఆదిలాబాద్ పరిషత్ ప్రభుత్వోపాధ్యాయ యూనియన్ అధ్యక్షుడు శ్రీ బి. పి. శాస్త్రి యీవిషయం వెల్లడిస్తూ టీచర్ల పరిస్థితుల్ని అభివృద్ధికి తెస్తూ సౌకర్యాలు కలిపించడంలో ఆదిలాబాద్ పరిషత్తుచూపిన ప్రాధాన్యాన్ని ఇతర పరిషత్తులు కూడా చూపాలని కోరారు. రాష్ట్రప్రభుత్వోపాధ్యాయ సంఘం కూడా తనఅభినందనలు అందజేస్తున్నది.

శ్రీ పల్లాదుర్గయ్యకు డాక్టరేట్

హైద్రాబాద్, ఏప్రిల్ 6

"పదహారవ శతాబ్దములో తెలుగు ప్రబంధ వాఙ్మయ పరిణామము" అను విషయముమీద థీసిస్ అందజేసిన శ్రీ పల్లాదుర్గయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయము పి. హెచ్. డి. డిగ్రీని ప్రసాదించింది.

చీఫ్ విప్‌గా శ్రీ కల్లూరి సుబ్బారావు

హైద్రాబాద్, ఏప్రిల్ 6

ప్లానింగ్ మంత్రిగా నియమింపబడిన శ్రీ పి. రంగారెడ్డి స్థానే ప్రభుత్వ చీఫ్ విప్‌గా శ్రీ కల్లూరి సుబ్బారావు (ఎం. ఎల్. ఏ) మార్చి 30 నుండి నియమింపబడ్డారు.

నెహ్రూ-చౌ చర్చలు విఫలిస్తాయా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఇండియా, చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి స్నేహపూర్వక ప్రయత్నాలనెంత హృదయపూర్వకంగా అరపగలిగి నప్పటికీ ప్రధాని శ్రీ నెహ్రూ యీ నెల 19 నుండి వారం రోజులపాటు సాగే చౌ-నెహ్రూ చర్చల సందర్భంగా అసాధారణమైన జాగ్రత్త వహించగలరని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

రష్యా నిర్మించిన విమానంలో ఒక పెద్ద నిపుణుల జట్టును వెంటపెట్టుకొని చైనా ప్రధాని చౌఎన్‌లై 19వ తేదీన ఢిల్లీ వస్తాడు. ఆయన కేవలం చర్చలకు ఉభయత్రా తగు ప్రాతిపదికలు లేవనే అంశం గమనిస్తూనే వస్తున్నాడు. చర్చలకోసమే ఆయన వస్తున్నందున విమానాశ్రయంలో స్వాగతం, ప్రముఖ్య విందులు మున్నగునవితప్ప తదితర సమావేశాలేవీకూడా ఏర్పాటు చేయబడవను కుంటున్నారు.

లోకసభలోగల కమ్యూనిస్టులు మినహా అన్ని పార్టీలవారూ ప్రధాని నెహ్రూకు లేఖాస్త్రం సరిహద్దుల్లో ఏ ప్రాంతాన్నిగాని వదులుకోనే పద్ధతికి దిగకుండా మనవాదనపై దృఢంగా ఉండాలని కోరారు.

తాను, చైనా ప్రధానితో జరుపనున్న చర్చలు అంతా ఫలప్రదమౌతాయని నెహ్రూ అనుకోడం లేదని కూడా అభిజ్ఞులద్వారా తెలుస్తున్నది. ఫలితం లేకపోయినా చౌఎన్‌లై చర్చలకు సిద్ధపడుతున్నప్పుడు ఇండియాయే వెనకకు తీస్తున్నదన్న అపవాదు రాకుండా ఉండేందుకై నెహ్రూ ప్రధాని చౌఎన్‌లైతో చర్చలకుపూను కొంటారనే అభిజ్ఞులు అంటున్నారు.

ఒక వేళ చర్చలు ఫలప్రదమైనప్పటికీ రెండు వేల సంవత్సరాలుగా వివాద రహితంగాఉన్న హిమాలయా ప్రాంతమిప్పుడు వివాదాస్పదమైనందున మున్ముందు జాగ్రత్తకు కొంత రక్షణదృష్టి ఎలాగూ అవసరమౌతుందనీ, ఇక చర్చలు విఫలిస్తే రక్షణ చర్యలపట్ల శ్రద్ధవహించడం తప్పనిసరి వ్యవహారమేననీ అభిజ్ఞులు తెలుపుతున్నారు.

ఇటువంటి చారిత్రక పరిణామం దృష్ట్యా ఉభయప్రధానుల చర్చలు ఫలవంతమౌతాయన్న ఆశకనిపించడం లేదు.

ఇటీవల బర్మాతోను, నేపాల్‌తోను చైనా ప్రభుత్వం ఒప్పందాలు కావించుకున్నంత మాత్రాన అవి చైనా వైఖరిని స్పష్టపరిచేవి కాదనీ ఆ ఒప్పందాల్లోని అంశాలు చాల స్వల్పమైనవనీ పైగా వాటి విషయంలో ఎట్టి దురాక్రమణగాని జరిగి ఉండలేదనీ కాని ఇండియా విషయంలో చైనా సేనలు 4000 చదరపు మైళ్ళ భారత భూభాగాన్ని ఆక్రమించుకొని ఉన్నాయనీ అభిజ్ఞులు వివరిస్తున్నారు.

చైనా మక్ మోహన్ రేఖను అంగీకరిస్తే అక్సాయచిన్ ప్రాంతంపై చైనా అధికారాన్ని ఇండియా అంగీకరిస్తూ ఒప్పందం కుదిరే అవకాశంకూడా ఏ మాత్రంలేదని అభిజ్ఞ వర్గాలు తెలుపుతున్నాయి. ఏదో దురాక్రమణ జరిగింది కనుక దాని పరిష్కారానికి మాత్రం కాకుండా, రాజకీయ ఆర్థిక రక్షణ వ్యవహారాల దృష్ట్యాఇండియాకు ప్రయోజనకరంగా ఉంటేనే సరిహద్దుల సర్దుబాట్లకు అవకాశంఉంటుందని వీరు తెలుపుతున్నారు.

హామర్షెల్డుకు ఆఫ్రేషియా రాజ్యాల లేఖ

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశాన్ని కోరుతూ

న్యూయార్క్, ఏప్రిల్ 5

గతశుక్రవారమునాడు సహారాలో ఫ్రాన్స్ అణ్వస్త్రము తిరిగి ప్రయోగించడముతో అవిషయమై సత్వర చర్చలు జరపాల్సిన అవశ్యకత ఏర్పడినట్లు పేర్కొంటూ 22 ఆఫ్రేషియా

నేడే చూడండి!
సుజనా పిక్చర్స్
సతీ తులసి
తా॥ ఎస్. వరలక్ష్మి, గుమ్మడి, కృష్ణకుమారి.
నూర్ మహల్
(అంబర్‌పేట)
గోల్‌నాక.
ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥
(Nima)

డిగాల్-మాక్మిలన్ చర్చలు

లండన్, ఏప్రిల్ 6

ఫ్రెంచిఅధ్యక్షుడు జనరల్ ఛార్లెస్ డిగాల్ బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్‌తో గతరాత్రి ప్రయివేటు చర్చలు జరిపాడు

రష్యాతో వచ్చేనెలలో శిఖరాగ్ర చర్చలుజరిపేందుకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు దృఢస్నేహరాజ్యాలుగా సిద్ధపడి వెళ్ళాలనీ; తమజాతీయరక్షణకై అవసరమగు కనీస అణ్వస్త్రాలకు తగు భద్రత కల్పించేట్లయితే అంతర్జాతీయ అణ్వస్త్రప్రయోగాలను పరిమితపరిచే ఒప్పందానికి ఫ్రాన్స్ ఒప్పుకుంటుందనీ, ప్రపంచశాంతి నిర్వహణకై ఐదుగు రాజ్యాలకు సాయపడేకార్యక్రమంలో సహకారం అవసరమనీ డిగాల్ తన చర్చల్లో మాక్మిలన్‌తో చెప్పినట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

స్థానికవార్తలు

శ్రీరామ భక్తసమాజంఆధ్వర్యాన జనరల్ బజారు (సికింద్రాబాద్) లో జరుగుతున్న శ్రీ రామనవమి ఉత్సవాల్లో 7వ తేదీ గురువారంనాడు సాయంత్రం 5-00 లకు "ఫ్లూట్" శ్రీ చంద్ర శేఖరన్, 7-00 లకు బుర్రకథ "రామదాసు"—శ్రీమతి సరోజినీదేవి అండ్ పార్టీ - బొలారం, రాత్రి 9-30 హరికథ "హనుమత్సాక్షాత్కారము" — శ్రీ వెంపరాల పార్వతీశం భాగవతార్ - ఏర్పాటు అయ్యాయి.

ఖైర్తాబాదు మండల కాంగ్రెసు కమిటీ, చింతలగూడ మండల కాంగ్రెసు కమిటీ, ఎఫ్ వార్డు దళిత జాతీయ సంఘము, బాపూజీ డ్రామా అసోసియేషన్‌ల ఆధ్వర్యాన ఖైర్తాబాదు దూద్‌ఖాన ఎదుట 7 వ తేదీ సాయంత్రము 7 గం॥ లకు పి. సి. సి. అధ్యక్షులు శ్రీ యన్. సరోత్తమరెడ్డి, డిప్యూటీ స్పీకర్ శ్రీమతి టి. యన్. సదాలక్ష్మిగార్ల సన్మాన సభ జరుగును.

ఆంధ్రప్రాచ్యకళాశాల (నల్లకుంట) ద్వితీయ వార్షికోత్సవము 8 ఏప్రిల్ సాయంకాలము గం॥ 5-00 లకు శ్రీ స్వామి వివేకానంద విద్యాసమితి వారి ఉన్నత పాఠశాల ఆవరణమున మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షతన జరుగును.

రాజ్యాలు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని ఏర్పాటుచేయాలనికోరుతూ డాగ్ హామర్షెల్డుకు ఒకలేఖ పంపాయి.

ఈలేఖపై సంతకాలుంచిన రాజ్యాలు ఇవి: అఫ్‌గనిస్తాన్, బర్మా, సిలోన్, ఇథోపియా, మలయా ఫెడరేషన్, ఘనా, గినియా, ఇండియా, ఇండోనీషియా, ఇరాక్, జోర్డాన్, లెబనాన్, లైబేరియా, లిబియా, మొరాకో, నేపాల్, పాకిస్తాన్, సౌదీఅరేబియా, సూడాన్, టునీషియా, యు.ఏ.ఆర్, యెమెన్

రేపు మ॥ 2-00 గం॥ విడుదల
తన అపూర్వ కళాసృష్టితో ప్రపంచ సాహిత్య రంగంలో చిరంజీవిగా నిలచిన
"మహాకవి కాళిదాసు" గాథ
(తెలుగు)


తారలు: నాగేశ్వరరావు, శ్రీరంజని, రాజసులోచన, రేలంగి, రంగారావు, లింగమూర్తి, కుచలకుమారి.
దీపక్ హైద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.
ఆటలు: 2-00, 5-45 మరియు 9-30 గం॥
రామా - వరంగల్.
(Nima) నవయుగ రిలీజ్.

ఇంపైన 6 వ సంయుక్త వారం!
రాతూ పిక్చర్స్ వారి
నిత్యకళ్యాణం పచ్చతోరణం
రాజేశ్వ సికింద్రాబాదు. రహత్ మహల్ ముషీరాబాదు.
ఆటలు: 6-00, 9-30 గం॥
9-4-60 నుండి సెలక్టు-బొల్లారం.
మరియు మార్కండేయ - వరంగల్.
(Nima) — ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

18 వ సంయుక్త వారము!
విజయవంతముగా నడచుచున్న ఉత్తమ చిత్రము.
బి. ఆర్. ఫిలిమ్స్
ధూల్ కా ఫూల్
(హిందీ)

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, నందా.
ఆఖరి రోజు
దిల్ షాద్ హైద్రాబాద్. ప్యారడైజ్ (ఎయిర్-కండిషన్డు) సికింద్రాబాద్.
ఆటలు: 3-15, 6-15, మరియు 9-30 గం॥
4 వారం దీపక్ - లాతూర్. 2 వ వారం లక్ష్మి - నాందేడ్.
మరియు ముకరం - జాల్నా.
(Nima) మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ విడుదల.

రేపు సా॥ 3-15 నుండి మహోజ్వలమైన విడుదల
కవి కాళిదాసు యొక్క కళానైపుణ్యమును చూడండి.
సింధూ ఫిలిమ్స్ వారి
* కవి కాళిదాస్ *
(హిందీ)

తా॥ భారత్‌భూషణ్, నిరూపరాయ్, అనితాగుహ, సప్రూ, నళినీచాటర్జీ.
"శకుంతల" మేఘసందేశం టెక్నికలర్ చిత్రమును తప్పక చూడండి!
కమల్ హైద్రాబాదు. మిసర్వా సికింద్రాబాదు
ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
(Nima) శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 6

ప్రారంభము	82	72
ముగింపు	82	71

శ్రీ సత్యనారాయణ

(డిప్టీ కలెక్టర్) భువనగిరి

వ్రాయుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్‌గారు నా భార్య కంటి పరీక్ష చేసి, ఒక గంటి అద్దముల జోడుఇచ్చిరి. కండ్లకు హాయినిచ్చు చున్నది. వీరి కండ్ల పరీక్ష అనుభవముగల అధునాతనమైనది. గంటి పరీక్ష నిమిత్తమై వీరు అధునాతన పరికరములు ఎల్లయు సమకూర్చు కున్నారు. వీరి భువనగిరి క్యాంపులో సుమారు రెండువందల మన్న అధిక ప్రజల నేత్రరోగములు పరీక్షించిరి. పరీక్షింపబడిన యీ ప్రజలందరికి ఆరోగ్యమై సంతృప్తి కలిగినట్లు నాకు తెల్సి చాలా సంతోషమైనది. నేనును నా అనుభవమువల్ల వీరు గొప్ప ప్రవీణులని తలంచితిని.

సం. [ ] తేది. 7-1-1950

మీరును మీ కండ్లపరీక్షచేయించి మీ కనువగు కంటి అద్దములను చేయించుకొనుటకు రాష్ట్రపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులు డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవను పొందుడు.

మేనేజర్ షోరూం కార్ఖానా

డాక్టర్ ఎస్. ఎం, లుఖ్మాన్

కంటి వైద్య నిపుణులు.

హెడ్డాఫీసు: "జనతాఆప్టిషియన్" నిజాంషాహిరోడ్, ఫోన్: 5141

బ్రాంచి ఆఫీసు: ఖదీం షోరూం: సుల్తాన్‌బజార్, ఫోన్ నెం: 5277

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఏప్రిల్ 6

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు బియ్యం	59-0-0	61-8-0
నెంబర్ 2	6-10-0	68-8-0
సాంబస్సు పా॥		
కొత్తసాంబర్లు	67-0-0	70-0-0
నూకలు	40-0-0	41-0-0
వరంగల్ సాం. పా॥	68-0-0	89-0-0
కందులుపెద్దవి కొ॥	52-0-0	54-6-0
కందులుచిన్నవికొ॥	44-0-0	46 0-0
మినుములు	52-0-0	53-0-0
సెనగలు	42-0-0	44-0-0
బెల్లం	54 0-0	64-0-0
పెసళ్ళు కొ॥	48-0-0	51-0-0
తెల్లజొన్నలు	4 4-0-0	46-6-0
పచ్చజొన్నలు	40-0-0	41-8-0
మిరపకాయలు	180-0-0	250-0-0
పసుపు	90-0-0	98-0-0
ఉల్లిగడ్డ కొ॥	10-8-0	18-4-0
చింతపండు కొ॥	65-0-0	90-0-0
నల్లవులవలు	87-0-0	87-4-0
తెల్లనువ్వులు	90-0-0	110-0-0
సజ్జలు		
పెద్ద కందిపప్పు	75-0-0	77-0-0
చిన్న కందిపప్పు	64-0-0	66-0-0
సెనగపప్పు	64-0-0	66-0-0
పెసరపప్పు	65-0-0	71-0-0
మినుప పప్పు	70-0-0	71-0-0
ఆముదాలు	71-0-0	72-0-0
లంకపిండి	46-0-0	47-0-0
ఇలాతికాయ చి॥		
యెర్రి నువ్వులు		
యెర్రి బొబ్బర్లు		

(12 శేర్ల మణుగు)

అల్లం	9-0-0 9-8-0
యెల్లిగడ్డ	6-0-0 7-0-0
పల్కుమానె	19-9-0
అలుగడ్డ	

సంక్షిప్త వార్తలు

రాజ్యసభ కొత్తసభ్యులకు డా॥ రాధాకృష్ణన్ స్వాగతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: నేడు రాజ్యసభ సమావేశం ప్రారంభమైనప్పుడు యిటీవల కొత్తగా ఎన్నికయిన సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. వారిలో డా॥ బెజవాడగోపాలరెడ్డి, మాకినేని బసవపున్నయ్య, వయొలెట్ అల్వా లక్ష్మీనన్ ప్రభృతులున్నారు. డా॥ రాధాకృష్ణన్ వారందరికి స్వాగతమిస్తూ రాజ్యాంగబద్ధముగా సమాజస్థాయిని పెంచాలంటే సభ్యులుసోమరితనాన్ని, అజ్ఞానాన్ని త్రుంపుమనిపాలన్నారు.

టిబెట్ సరిహద్దు అభివృద్ధి

హోంమంత్రి పంత్ నేడు రాజ్యసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ టిబెట్ సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి అనేక రోడ్లు వేసియు, ఇతరత్రానూ పూనుకుంటున్నామని అన్నారు. అందులో మూడుజిల్లాలు యు.పి. లోనూ, ఒక జిల్లా పంజాబ్‌లోనూ ఉంది.

మద్రాసులో ప్రెసిడెంటు నాసర్

మద్రాసు, ఏప్రిల్ 6: ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు ప్రెసిడెంట్ నాసర్ నేడు మద్రాసులో తన రెండో రోజు కార్యక్రమాన్ని పెరంబూరులోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీనిసందర్శించడంతో ప్రారంభించారు. భారతదేశ పారిశ్రామికాభివృద్ధి తనచెంతో ఆకర్షిస్తున్నదని ఫ్యాక్టరీ సందర్శనానంతరం ఆయనన్నారు.

రాజాజీకి జరిగిన అవమానానికి విచారం

భోపాల్, ఏప్రిల్ 6: ప్రముఖ హిందీవాది సేఠ్ గోవిందదాస్ ఎం.పి. హిందీలో మాట్లాడలేదని గత ఆదివారము వారణాసిలో రాజాజీనిమాట్లాడనివ్వక పోవడం విచారకరమన్నారు. ఆయనకు రాని భాషలో ఆయనమాట్లాడాలనడం తప్పన్నారు.

అగ్ని ప్రమాదంలో నలుగురి మృతి

మోరదాబాద్, ఏప్రిల్ 6. దియోబ్రి గ్రామంలో సంభవించిన ఒక అగ్ని ప్రమాదంలో నలుగురు సజీవ దహనానికి గురయినారు. ఆ ప్రమాదంలో 8 వందల ఇండ్లు కాలిపోయి వెయ్యిమంది నిరాశ్రయులయినారు.

పైచిత్రం:- వ్యవసాయోత్పత్తిదారుల అంతర్జాతీయసమాఖ్య 11వ మహాసభకు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ న్యూఢిల్లీలో విజ్ఞానభవనంలో ప్రారంభోత్సవము జరిపినప్పటి దృశ్యం. మధ్య చిత్రం:- న్యూఢిల్లీలో ఆసియా యువజన వసతిగృహాల ద్వితీయ మహాసభకు భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవము జరిపినప్పటి చిత్రం. దిగువచిత్రం:- న్యూఢిల్లీలో విజ్ఞానభవనంలో ద్వితీయఅంతర్జాతీయ జూరిస్టులమహాసభలో పాల్గొంటున్న ప్రధాని శ్రీ నెహ్రూ.

ఈప్రకారం ఈ రోజు అయినధరలు వ్రాయించినాము గిట్టిన సరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వెండి బంగారాల ధరలు

ముద్రాలరాఘవులుగారి చంద్రయ్య దుకాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 6

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం: 4890

బంగారం	181-6-0
ఆభోక్ ఫిన్స్	191-10-0
సవరను	84 0-0
వెండి తు 00కి	219-0-0
చిల్లర 1 కి	2-3-6

నేడే చూడండి!

"ఫిలిమ్ ఫేర్" బహుమతి పొందిన మహత్తర చిత్రము.

బిమల్ రాయ్ వారి:

సుజాత

సునిల్‌దత్, నూతన్, శశికళ.

సంగీతం: ఎస్. డి. బర్మన్.

మినర్వా

సికింద్రాబాదు,

ఆటలు: 6-15, 9-30 గం॥

(Nima)

ఉర్దూ భాషాభివృద్ధికి గ్రాంటు

హైద్రాబాదు, ఏప్రిల్ 6

ఉర్దూభాషను ప్రోత్సహించడానికీ, వ్యాప్తిపరచడానికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందు నిమిత్తం ఏర్పడిన కమిటీకి రు. 10 వేలు గ్రాంటు యిచ్చింది.

కమిటీ ముందుగా ఒక గ్రంథాలయాన్నీ, పఠన మందిరాన్నీ నెలకొల్పినది.

డి.ఎస్.సి. నుండి జి.ఆర్. రెడ్డి రాజీనామా

శ్రీనగర్, ఏప్రిల్ 6

ప్రజాస్వామ్య జాతీయ మహాసభ కాశ్మీర్ రాష్ట్రకమిటీ ఉపాధ్యక్షుడు జమ్ము కాశ్మీర్ మాజీ స్పీకర్ అగు జి.ఆర్. రెంజు డి ఎస్.సి. (మహాసభ) నుండి రాజీనామా ఇచ్చారు. దాని అధ్యక్షుడు జి.ఎం. సాదిక్‌కు అతడొక లేఖవ్రాస్తూ డి.ఎస్.సి.లోని ప్రముఖ నాయకులు కొందరు (ఉపాధ్యక్షుడు డి.పి. ధార్‌తో సహా) కాశ్మీర్‌లోని ఒక మతవర్గంతో చేతులు కలుపుతున్నందుకు నిరసనగా తాను రాజీనామా చేస్తున్నట్లాతడు తెలిపాడు.

నిమ్న జాతులకు రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమనే తీర్పు

పెద్దకోర్టు సవరించేవరకూ తాము బద్ధులమై ఉంటామని లోకసభలో జగజ్జీవనరాం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

మూడోతరగతి ఉద్యోగాలకు నిమ్నజాతులు, తెగలకు రిజర్వేషన్లు చేయడం, రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని యిటీవల మద్రాసు హైకోర్టు తీర్పు చెప్పడంపై నేడు లోకసభలో అనేక ప్రశ్నలడగబడటం, ఉద్రిక్త వాతావరణం తలెత్తడం జరిగింది.

మాజీ మంత్రి శ్రీ మహావీర్ త్యాగి, రైల్వే మంత్రి శ్రీ జగజ్జీవనరాంల మధ్య తీవ్రవాదోపవాదాలు జరగగా స్పీకర్ శ్రీ అయ్యంగార్ ఉద్రిక్తతపడవలదని చెప్పారు.

కేవలం సీనియారిటీ ద్వారా జరిగే ప్రొమోషన్ల విషయమై నిమ్నజాతులు, తెగలకు ఎట్టి రిజర్వేషన్లు చేయలేదని మంత్రి శ్రీ జగజ్జీవనరాం అన్నారు. పోటీద్వారా ప్రొమోషన్లు జరిగే సందర్భాలలోనే కొన్ని రిజర్వేషన్లు చేయబడినవన్నారు.

ఇంకా పెద్ద కోర్టు ఆ నిర్ణయాన్ని సవరించేవరకూ మద్రాసు హైకోర్టు తీర్పుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రైల్వేల మంత్రి అన్నారు.

శ్రీ మహావీరత్యాగి: బ్రిటిష్ వారి కాలంలోకూడ కులతత్వంపై ప్రొమోషన్లు జరగలేదనే విషయం ప్రభుత్వానికి తెలుసునా? కేవలం సంఘ వ్యతిరేకమైన యీ అంశం ఒకే మంత్రి ఉత్తర్వా లేక మంత్రివర్గం దీన్ని పరిశీలించినదా?

శ్రీ జగజ్జీవనరాం: సంఘ వ్యతిరేక మనేమాటకు అభ్యంతరం చెబుతున్నాను.

త్యాగి: ఇది కులతత్వం, సంఘ విరుద్ధం. నేను, దేశమూ అలాగే భావించడం జరుగుతున్నది.

ఉద్రిక్తులు కారాదని స్పీకర్ ఉభయులకూ హెచ్చరించారు.

రామన్నపేటకు పూర్వవిస్తరణ బ్లాకు

నల్లగొండ, ఏప్రిల్ 6

నల్లగొండజిల్లా రామన్నపేటప్రాంతానికి ప్రి ఎక్స్‌టెన్షన్ బ్లాకు మంజూరు చేయబడినది. ఈబ్లాకులో 53 గ్రామాలు ఉంటాయి, వీనివిస్తీర్ణం 216 చదరపుమైళ్ళు, జనాభా 59 వేలు రామన్నపేట సర్కిల్ గ్రామాలుగాక 20 ఆత్మకూర్ సర్కిల్ గ్రామాలు ఈబ్లాక్‌లో ఉంటాయి.

నల్లగొండజిల్లా 19 బ్లాకులక్రింద విభజింపబడగా ప్రస్తుతం 12 బ్లాకులు వీనిలో పనిచేస్తున్నాయి. ఈబ్లాకులుపుగొని వీనిసంఖ్య 13కు పెరిగింది. ఈబ్లాకులన్నీ కలుపుకొని 823 గ్రామాలు.

[మొదటి పేజీ తరువాయి]

భిలాయ్ రిక్రూటింగు

ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వచ్చిన నెల రోజుల నోటీసు పొందిన 5017 మంది కాక యీ యేడాదిలోగా భిలాయ్ ఉక్కు కర్మాగారపు నిర్మాణ శాఖనుండి 25600 మంది అదనపు కార్మికులు రిక్రూటు చేయబడుతారని నేడు రాజ్యసభలో ఉక్కు గనులు ఇంధన శాఖల మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ తెలియజేశారు. వీరందరికీ ప్రత్యామ్నాయజీవనోపాధులుకల్పించే విషయంపట్ల శ్రద్ధగైకొన బడుతున్నదనికూడా ఆయన చెప్పారు.

హృదయచలనం ఆపి ఆపరేషన్లు

హృదయకోశంపై జరుపవలసివచ్చే ఆపరేషన్ల సందర్భంగా తాత్కాలికంగా హృదయచలనాన్ని నిలిపివేసే ప్రయోగాలు సంతృప్తికరమైన ఫలితాలతో బొంబాయి, నెల్లూరుల్లోని ఆసుపత్రులలో చేపట్టబడ్డాయని నేడు లోకసభలో ఆరోగ్యమంత్రి శ్రీ డి.పి. కర్మార్‌కర్ చెప్పారు. ఇటీవల కాన్పూరులో ఒక డాక్టరు 27నిముషాలపాటు ఒక కుక్క గుండెకాయను చలనంఆపి ఆపరేషన్ నిర్వహించిన మాట వాస్తవమేనని మరోప్రశ్నకు కేంద్రారోగ్య మంత్రి జవాబిచ్చారు.

మానవహృదయకోశాలపై ఆపరేషన్ల విషయంలో హృదయచలనంఆపే ప్రయోగాలు దేశంలో పలుచోట్ల సాగించబడుతున్నాయట. ఇలాహృదయచలనమాపి ఆపరేషన్ చేస్తే కొన్ని హృద్రోగాలు నశించగలవని మంత్రి అన్నారు.

శ్రీ ఎస్. ఆర్. బాబయ్య మృతికి సంతాప సభ

హైద్రాబాద్, ఏప్రిల్ 6

ఇటీవల అకాల మరణానికి గురియైన తెలంగాణ దళితజాతి సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. బాబయ్య మృతికి సంతాపాన్ని వెలిబుచ్చుటకు బషీర్‌బాగ్ దళితజాతి సంఘకార్యాలయంలో ఏప్రిల్ 9 వ తేదీ శనివారం సాయంత్రం 6½ గంటలకు సంతాపసభ జరుగుతుంది. ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహిస్తారు

ఉపముఖ్యమంత్రి శ్రీ జి. రంగారెడ్డి, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్, శ్రీ బి.వి. గురుమూర్తి (ఎం.ఎల్.ఏ.), శ్రీ వి. ముత్యాలరావు (ఎం.ఎల్.ఏ.), శ్రీ కొజ్జం నర్సింలు ప్రభృతులు ప్రసంగిస్తారు.

రాకపోకలు

పల్లెరువర్కుశాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఏప్రిల్ 8వ తేదీ రాత్రి 8-45 గం॥లకు బయలుదేరి విజయవాడ వెడతారు. తరువాత గుడివాడ, నెల్లూరు, బంగుమల్లి, మచిలీపట్నం, పులిగడ్డ, సంగమేశ్వరం, కోడూరు, కొడాలి, గుంటూరు, ఏలూరు, చిన్నాయ్‌గూడెం, కొప్పూరు పిఠాపురం, కాకినాడ, జిమ్మానులను సందర్శిస్తారు. ఏప్రిల్ 16 నుంచి 22వ తేదీవరకు పాలకొల్లులో వుంటారు.

హోంమంత్రి శ్రీ మందులనరసింగరావు ఏప్రిల్ 9వ తేదీ సాయంత్రం 4 గంటలకు బయలుదేరి నిజాంసాగర్, మద్నూర్‌లకు వెడతారు. అచ్చటినుంచి లోహన్ నిజామాబాదులకు కూడ వెళ్ళి ఏప్రిల్ 12వ తేదీరాత్రి 10 గంటలకు హైద్రాబాదు తిరిగి వస్తారు.

రాష్ట్రప్రణాళికా శాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఏప్రిల్ 11వ తేదీ మధ్యాహ్నం 1-30 గంటలకు బయలుదేరి నిజామాబాద్ జిల్లా భీమ్‌గుల్ వెళ్లి అచ్చటినుంచి చౌటుపల్లికి కూడా వెళ్ళి అదేరాత్రి 12 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

వ్యవసాయ, కార్మికశాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఏప్రిల్ 8వ తేదీ ఉదయం 6 గంటలకు బయలుదేరి ఖమ్మం వెడతారు. అచ్చటినుంచి కామేపల్లి, యెల్లందు, కొత్తగూడెం, కుర్నపల్లి, మధిర తాలూకా, తెట్టెలపాడు, పిండిపోలు బీరోలులకి కూడ వెళ్ళి ఏప్రిల్ 10వతేదీ రాత్రి 12గంటలకు నగరానికి తిరిగివస్తారు.

అగ్ని ప్రమాదంలో రు. 17 వేల నష్టం

నల్గురికి గాయాలు

నల్గొండ, ఏప్రిల్ 6

నారాయణపూర్ సమితిలోని కడియాలబావి తండాలో అగ్నిప్రమాదం జరిగినది. 22 గుడిసెలు ఒక పూరిల్లు ధ్వంసమైనవి. నలుగురు స్త్రీలకు కాల్పులవల్ల బాగా గాయాలు అయినవి, రు. 17వేలమేరకు ఆస్తి నష్టం జరిగినది.

మన స్వరాజ్య లక్ష్యం

ముఖ్యమంత్రి వివరణ

కరీంనగర్, ఏప్రిల్ 6

గత సోమవారంనాడు కోరుట్ల ప్రి ఎక్స్టెన్షన్ బ్లాకును ప్రారంభిస్తూ, ప్రజా బాహుళ్యంయొక్క ఆర్థిక సౌష్ఠవసిద్ధే మన స్వరాజ్య లక్ష్యమన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య. ఈ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం జాతీయాభివృద్ధి ప్రణాళికలు నిర్వహిస్తుందన్నారు. నిర్మాణ కార్యక్రమ నిర్వహణలో పోటీ పడవలసినదిగా ప్రజల నభ్యర్థించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యోక్కారావు (ఎం.ఎల్.ఏ.) అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంటు సమావేశానికి హాజరయ్యారు.

ఇల్లు అమ్మకము

మాసులు ముత్తమ్మ మరియు కూతురు బాగమ్మ కలిసి యిల్లు నెం. 18-4-780 అల్యాబాద్ రాజన్న బావి వద్ద గల దానిని అమ్ముచున్నారు. కావున కొనదలచిన వారు పై అడ్రసుకు వచ్చి సంప్రదించగలరు.

ఇట్లు

ముత్తమ్మ, బాగమ్మ

అల్యాబాద్.

ప్రకటన

నల్లగొండ సహకార కేంద్ర బ్యాంకు సర్వసభ్య సమావేశము నుది. 28-4-1960 తేదిన సాయంత్రం 5 గంటలకు సూర్యాపేటలోని బ్యాంకు భవనమునందు యీ దిగువ విషయములను చర్చించునిమిత్తం యేర్పాటు చేయుటకు బ్యాంకు పాలకవర్గమువారు నిశ్చయించిరి. గాన బ్యాంకు సభ్యులెల్లరు తప్పక సమావేశమునకు హాజరుకాగలందులకు కోరడమైనది

1. బైలాలసవరణ. 2. 1959-60 సం॥ కు సవరించబడిన బడ్జెట్టునూ 1960-61 సం॥ కు బడ్జెట్టునూ. 3. బ్యాంకుకు జీపుకారు కొనుట. 4. ఇతరములు.

సి. హెచ్. నరసింహం,

కార్యదర్శి.

మెస్సర్స్: హింద్ ఆటో ఇంజనీరింగ్ కం.

రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ వారిని 1960 సం॥ ఏప్రియల్ 1 వ తేదీ నుండి తెలంగాణా ప్రాంతమునకు మా ఫియట్ డీలర్సుగా నియమించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

ది ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్

ఆగ్రారోడ్, కుర్లా, బొంబాయి.

శారీస్‌ల్యాండ్ పురోభివృద్ధిగాంచుచున్నది:

అధునాతన ఫ్యాషన్ కుట్టుశాఖను

నేడే ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.

"బ్యూటీ" లేడీస్ టైలర్లు

బాంబేలో శిక్షణపొంది అనుభవజ్ఞుడైన శ్రీ ఎ. జె. సురతి లేడీస్‌కట్టర్ మాస్టర్ పర్యవేక్షణక్రింద అందముగా తగినట్లు కత్తిరింపుచేయబడును.

సంప్రదించండి:

శారీస్‌ల్యాండ్

43, బషీర్‌బాగ్, గాంధిమెడికల్ కాలేజీ ఎదుట, హైద్రాబాద్-1.

(Bahar)

ప్రకటన

ట్రంకు మాన్యుఫ్యాక్చరింగ్ అసోసియేషన్, హైద్రాబాద్ & సికింద్రాబాద్ యొక్క సభ్యులందరకు తెలియజేయునది గడచిన 14 మాసముల కాలములో డైరెక్టర్ కామర్స్ & ఇండస్ట్రీస్ వారిచే మొత్తము 65 మంది సభ్యులకు 600 టన్నుల కోటాను మంజూరుచేయగా డైరెక్టర్ కంట్రోల్డ్ కమాడిటీస్, హైద్రాబాద్ వారు 7 టన్నుల 9 హండ్రెడ్ వైట్ లు మాత్రమే (పర్చెస్టుపీట్) అసోసియేషన్‌కు యిచ్చినారని ఎగ్జిక్యూటివ్ కమిటీవారు 5-4-1960 న జరిపిన సమావేశముద్వారా తెలుపుటకు విచారించుచున్నారు. తరువాత డైరెక్టర్ కంట్రోల్డ్ కమాడిటీస్ ఉచితముగా అమ్మబడుచున్న కట్ ఫీసులను మామూలు కోటాగా మంజూరిక్రింద లెక్కించబడునని నిబంధనలకు వ్యతిరేకముగా తెలియజేయు వారి ఉత్తరువు క్రమవిరుద్ధముగా కనుపించుచున్నది. ఈ చర్య ఫలితముగా హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలోని ట్రంక్ మాన్యుఫాక్చరర్ల వర్కుషాపులన్నియు మూసివేయబడి షుమారు 500 మంది నిరుద్యోగులు తయారగుట చాలా విచారకరమైన సంఘటనగా తయారైనది.

ఈ సందర్భమున సంయుక్త ప్రతినిధివర్గముద్వారా 7-4-1960 న డైరెక్టర్ కామర్స్ & ఇండస్ట్రీస్ వారిని కలియుటకు నిశ్చయించుకొనైనదనియు మరియు సభ్యులందరు నేడు మధ్యాహ్నం 1-0 గం॥ వరకు డైరెక్టర్ కామర్స్ & ఇండస్ట్రీస్ వారి కార్యాలయములో తప్పక హాజరుకావలెననియు కోరబడుచున్నది.

అధ్యక్షుడు:

సయ్యద్ ఉస్మాన్: ప్రొప్రయిటర్:

ఉస్మానియా ట్రంక్ ఫ్యాక్టరీ, నిజాంషాహిరోడ్, హైద్రాబాద్.

For Ideal listening all the time

RESA

New RESA POPULAR MODEL P59-6T

* 6 వాల్వు ఏ. సి. ఆల్ వేవ్ మాడల్
* పికప్ అండ్ ఎక్స్టా లౌడ్‌స్పీకర్ కనెక్షన్‌లు
* పాలిష్‌డ్ వుడన్ కాబినెట్
* ఫ్లడ్ లిట్ డయల్
* ట్రాపికలైజ్‌డ్ భాగములు
* ఒక యేడు వూచీ.

RESA RADIO SHOW-ROOM

P.B 3755

3/16, MOUNT ROAD, MADRAS-2.

Phone: 84380

రిసా రేడియో షోరూమ్

"మూసీ మ్యూజికల్"

ఫోన్; 94380

P.B.No. 3755 3/16, మౌంట్ రోడ్, మద్రాసు-2 తంతి: "ASSEMBLER"

9-1-60 శనివారంనుండి గొప్ప విడుదల

తెలుగు తలన చిత్రములో నటన్‌మహామూర్ ప్లేబ్యాక్‌ను ప్రథమ పర్యాయము విని ఆనందించండి!

భాస్కర్ ప్రొడక్షన్స్

మనోరమ (తెలుగు)

-: తారాగణం :-

కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, పూర్ణకాంతం, అదోనిలక్ష్మి, మిక్కిలినేని, పినాకుమారి, హార్‌నాథ్.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

(Nima)

? ? ?

హైదరాబాదు.

—ఉదయశ్రీ విమలల.

Ebited Printed and Publisad by N.NarothamReddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad [A.P]